


# విభారె
తెలుగు దినపత్రిక
VIBHARE TELUGU DAILY








PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి మంగళవారం 20-09-2022 సంపుటి : 04 సంచిక : 29 పేజీలు : 4 వెల : రూ 3-00


## పోలవరంపై
# ఏపీ అసెంబ్లీలో రగడ..



తాడేపల్లి: ఏపీ అసెంబ్లీ పోలవరంపై వాదోపవాదాలతో దద్దరిల్లింది. అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకున్నది. పోలవరం ముంపు పరిహారంపై ప్రతిపక్ష టీడీపీ లేవనెత్తిన అంశాలపై తొలుత ఏపీ నీటిపారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు స్పష్టతనిచ్చారు. అనంతరం సీఎం జగన్ అసెంబ్లీలోనే పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చి పోలవరం ప్రాజెక్టు కడుతున్న తీరును అసెంబ్లీకి వివరించారు.పోలవరం ప్రాజెక్టు ముంపు బాధితులను ప్రభుత్వం విస్మరిస్తున్నదని టీడీపీ ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఆరోపించడంతో అసెంబ్లీలో వాగ్వాదం మొదలైంది. ముంపు బాధితులకు రూ.10 లక్షలిస్తామని సీఎం జగన్ హామీ ఇచ్చారని బుచ్చయ్య చౌదరి గుర్తుచేశారు. ఎంత మందికి పరిహారం ఇచ్చారని ప్రశ్నిస్తే ప్రశ్నే ఉత్పన్నం కాదని సమాధానం ఇవ్వడమేంటని ఆయన ప్రశ్నించారు. దీనికి సమాధానమిస్తూ.. భూములు కోల్పోయిన వారికి రూ.10 లక్షలిస్తామని హామీ ఇవ్వలేదని స్పష్టంచేశారు. పరిహారం ఇవ్వమన్నప్పుడు ఎన్ని ఎకరాలనే ప్రశ్నే ఉత్పన్నం కాదని అంబటి చెప్పారు. ఇళ్లు కోల్పోయిన వారికి మొత్తం రూ.10 లక్షలు ఇస్తామని సీఎం హామీ ఇచ్చిన విషయాన్ని సభ దృష్టికి తీసుకొచ్చారు. ఇందులో కేంద్రం వాటా రూ.7.5 లక్షలు కాగా, రాష్ట్రం వాటా రూ.2.5 లక్షలు అని అంబటి తెలిపారు.ఈ సందర్భంగా సీఎం జగన్ జోక్యం చేసుకుని.. పోలవరం నిర్వాసితులకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ కింద రూ.6.86 లక్షల పరిహారం గతంలో ఇచ్చారని, తాము అధికారంలోకి వస్తే దాన్ని రూ.10 లక్షలకు పెంచుతామని చెప్పామని, ఇచ్చిన మాట ప్రకారం ఉత్తర్వులు కూడా జారీ చేసినట్లు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 3073 మందికి పునరావాసం కింద కేవలం రూ.193 కోట్టే ఖర్చుచేశారని, అదే తమ ప్రభుత్వం గత మూడేండ్లలో

### సీఎం జగన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

10,330 మందికి పునరావాసం కింద రే.1773 కోట్లు ఖర్చు చేశామన్నారు. రూ.1960.95 కోట్ల వ్యయంతో 14,110 మంది నిర్వాసితుల పునరావాసం పూర్తయిందని, పునరావాసం పనులు శరవేగంగా జరుగుతున్నాయని చెప్పారు. ఈ సందర్భంగా పోలవరం ప్రాజెక్టు పనులు టీడీపీ హయాంలో జరిగిన, వైసీపీ హయాంలో జరుగుతున్న తీరును పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. చంద్రబాబు నాయుడు దగ్గరుండి మరీ ప్రాజెక్టును సర్వనాశనం చేశారని జగన్ దుయ్యబట్టారు. చంద్రబాబు నాశనం చేసిన ప్రాజెక్టను రిపేర్ చేసేందుకు చాలా కుస్తీలు పట్టాల్సి వస్తుందని విమర్శించారు. ఇవన్నీ చూస్తుంటే చంద్రబాబు సీఎం పదవికి కాదు కదా ఎమ్మెల్యే అయ్యేందుకు కూడా అన్‌ఫిట్ అని వ్యంగ్యంగా అన్నారు.

## మూడోరోజూ ఏపీ అసెంబ్లీ నుంచి
# టీడీపీ సభ్యుల సస్పెన్షన్

అమరావతి : ఏపీ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి టీడీపీ ఎమ్మెల్యేల సస్పెన్షన్ కొనసాగు తుంది. ఇవాళ కూడా అసెంబ్లీ సమావేశాల మూడోరోజూ తమకు చర్చకు అవకాశమివ్వాలని టీడీపీ సభ్యులు పట్టుబట్టారు. రైతుల సమస్యలపై చర్చకు అవకాశమివ్వాలని, రైతు ద్రోహి జగన్ అంటూ నినాదాలు చేస్తూ పోడియంను ముట్టడించారు.మరోవైపు చంద్రబాబు 420 అంటూ మరోవైపు వైసీపీ ఎమ్మెల్యేలు నినాదాలు చేశారు. ప్రశ్నోత్తారాలు జరుగకుండా ఆటంకం కలుగుతుండడంతో సభ్యుల సస్పెన్షన్‌కు రాష్ట్రవ్యవహారాల మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ సిఫార్సు చేయడంతో



ఈ మేరకు సభా అధ్యక్ష స్థానంలో ఉన్న స్పీకర్ తమ్మినేని సీతారాం టీడీపీ ఎమ్మెల్యేలను ఒకరోజు సస్పెన్షన్ చేశారు.

# పవన్ పార్టీ పెట్టింది చంద్రబాబు కోసమే.. మంత్రి రోజా కీలక వ్యాఖ్యలు





అమరావతి: జనసేన అధినేత పవన్ కల్యాణ్‌కు ఏపీ పర్యాటక శాఖ మంత్రి ఆర్కే రోజా స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. కాగా, మంత్రి రోజా సోమవారం అసెంబ్లీ వద్ద మీడియాతో మాట్లాడుతూ..'ఎమ్మెల్యేగా గెలవలేని పవన్ నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారు. సినిమా పిచ్చి ఉన్నవాళ్లే పవన్ మీటింగ్‌లకు వస్తున్నారు. పవన్‌కు సింగిల్‌గా పోటీచేసే దమ్ములేదు. పవన్‌కు 175 స్థానాల్లో పోటీ చేసే దమ్ముందా?. జనసేనకు 175 స్థానాల్లో అభ్యర్థులే లేరు కానీ.. అసెంబ్లీ జెండా ఎగురవేస్తారట. ముందు సర్పంచ్‌లుగా గెలవండి.. తర్వాత ఎమ్మెల్యేల గురించి ఆలోచించండి.పవన్.. ఓటుకు నోటు కేసులో చంద్రబాబును ఎందుకు ప్రశ్నించలేదు. ఓటుకు నోటు కేసులో హైదరాబాద్ నుంచి పారిపోయి కరకట్టలో దాక్కున్న చంద్రబాబును పవన్ ఎందుకు ప్రశ్నించలేదు. విభజన చట్టంలో ఏపీ ఆస్తులపై పవన్ ఎందుకు మాట్లాడలేదు. ప్యాకేజీలు తీసుకుని వేరే పార్టీలకు ఓటు వేయమని చెబుతున్నారు. ఎన్టీఆర్, చిరంజీవి పార్టీ పెట్టి సింగిల్‌గా పోటీచేస్తే.. పవన్ మాత్రం 2014లో ప్యాకేజీకి ఆశపడ్డారు. ప్యాకేజీల కోసమే పవన్ విమర్శలు చేస్తున్నారు. పవన్ పార్టీ పెట్టింది చంద్రబాబు కోసమే. ఏపీ ప్రజలు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి మద్దతుగా ఉన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలే సీఎం జగన్ పాలనకు ఉదాహరణ. ఎమ్మెల్యేగా గెలవని లోకేశ్ బాబును మంత్రిని చేశారు. మంత్రిగా లోకేశ్ ఏం చేశారు?. చంద్రబాబుది అధికార దాహం. వ్యవసాయం దండగ అన్న వ్యక్తి చంద్రబాబు. అక్రమ కేసులు పెట్టి రైతుల ఆత్మహత్యలకు కారణమయ్యారు. రైతులకు చంద్రబాబు చేసిందేమీ లేదు. సీఎం వైఎస్ జగన్ రైతు పక్షపాతిగా నిలిచారు' అని స్పష్టం చేశారు.

## ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా
# వీరభద్రస్వామి ఎన్నిక



అమరావతి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్‌గా కొలగట్ల వీరభద్రస్వామి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇవాళ అసెంబ్లీ మూడోరోజు సమావేశం ప్రారంభం కాగానే తొలుత ప్రశ్నోత్తరాలు చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీ సీఎం జగన్ పోలవరం ప్రాజెక్టుపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. అనంతరం డిప్యూటీ స్పీకర్ ఎన్నికను చేపట్టారు. ఏపీ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పదవి ఎన్నికకు ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. దాంతో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికయినట్లు స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించారు.డిప్యూటీ స్పీకర్‌గా ఎన్నికయిన కొలగట్లను సీఎం జగన్, టీడీపీఎల్పీ లీడర్ అచ్చెన్నాయుడు సభాపతి స్థానానికి తీసుకొని వెళ్లారు . ఏకగ్రీవంగా ఎన్నికయిన డిప్యూటీ స్పీకర్‌ను అధికార, ప్రతిపక్ష ఎమ్మెల్యేలు అభినందించారు. ఇటీవలి వరకు డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న కోన రఘుపతి పదవికి రాజీనామా చేయడంతో ఈ ఎన్నిక అనివార్యమయింది.

# మార్గదర్శికేసులో రామోజీకి సుప్రీంకోర్టు నోటీసులు





న్యూఢిల్లీ: మార్గదర్శి కేసులో రామోజీరావుకు, ఏపీ? ప్రభుత్వానికి సుప్రీంకోర్టు నోటీసులు జారీచేసింది. సుప్రీంకోర్టులో ఈ కేసుపై సోమవారం విచారణ జరిగింది.కేసుకు సంబంధించి ఏపీ ప్రభుత్వం తరపున వికాస్ సింగ్ వాదనలు వినిపించారు. పిటిషన్‌లో లేవనెత్తిన అంశాలకు నాలుగు వారాల్లో సమాధానం చెప్పాలని సుప్రీంకోర్టు ఆదేశించినట్లు పిటిషనర్ ఉండవల్లి అరుణ్‌కుమార్ తెలిపారు.ఈ విషయంపై ఉండవల్లి అరుణ్‌కుమార్ మాట్లాడుతూ.. 'మార్గదర్శి కేసులో ఆంధ్రప్రదేశ్ గవర్నమెంట్ దాఖలు చేసిన పిటిషన్‌పై రామోజీరావుకు ధర్మాసనం నోటీసులు ఇచ్చింది. 4 వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. మార్గదర్శిలో చేసింది నేరమా కాదా అనే విషయంపై వాదనలు కొనసాగనున్నాయి. ఏపీ ప్రభుత్వం మార్గదర్శి కేసులో ప్రధాన పాత్ర పోషించబోతుంది.తెలంగాణ ముఖ్యమంత్రిని కూడా మార్గదర్శి కేసులో పిటిషన్ దాఖలు చేయాలని కోరడం జరిగింది. రెండు నెలలు అవుతున్నా తెలంగాణ ప్రభుత్వం ఇంకా వకాలత్ దాఖలు చేయలేదు. కేసీఆర్ చెప్పిన తర్వాత కూడా రెండు నెలల నుంచి పిటిషన్ దాఖలు చేయడం ఎందుకు ఆలస్యం అయిందో అర్థం కావడం లేదు.మార్గదర్శి కేసులో రామోజీరావు కూడా సుప్రీంకోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేశారు. ఖాతాదారుల నుంచి డిపాజిట్లు ఎంతోమంది తీసుకుంటున్నారు వారిని ఒక విధంగా, రామోజీరావును ఒక విధంగా చూడొద్దని కోర్టును కోరడం జరిగింది. డిపాజిట్లు తీసుకోవడం నేరమా కాదా అనేది మాత్రమే కోర్టును అడుగుతున్నాం. ఎవరెవరు డిపాజిట్లు చేశారో వారి పేర్లు అన్ని కూడా నా దగ్గర ఉన్నాయి' అని పిటిషనర్ ఉండవల్లి అరుణ్‌కుమార్ తెలిపారు.

## వివేకానంద హత్య కేసులో సుప్రీంకు సునీతారెడ్డి..
# ఏపీ సర్కార్‌కు నోటీసులు



ఢిల్లీ: వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో తమకు న్యాయం జరుగడం లేదని ఆయన కుమార్తె సునీతారెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఏపీలో విచారణ జరిగితే తమకు న్యాయం అందదని, అందుకని మరో రాష్ట్రానికి కేసు విచారణను బదిలీ చేయాలని సునీతారెడ్డి సుప్రీంకోర్టుకు విజ్ఞప్తిచేశారు. దాంతో ఏపీ సర్కార్‌తోపాటు సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసి తదుపరి విచారణను అక్టోబర్ 14 కు వాయిదా వేసింది.తన తండ్రి హత్య కేసు విచారణను మరో రాష్ట్రానికి బదలాయించాలని కోరుతూ వివేకానందరెడ్డి కుమార్తె సునీతారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ కేసు ఆంధ్రప్రదేశ్ పోలీసులు విచారణ జరిపినట్లయితే తమ కుటుంబానికి న్యాయం జరుగదని తాము భావిస్తున్నట్లు కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. అందుకని హత్య కేసు విచారణను మరో రాష్ట్రానికి బదిలీ చేసి పర్యవేక్షించాలని ఆమె తన పిటిషన్‌లో కోరారు. దీనిపై జస్టిస్ ఎంఆర్ షా, జస్టిస్ కృష్ణమురారీతో కూడిన సుప్రీంకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. సీబీఐతో పాటు ఏపీ సర్కార్‌కు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణను వచ్చే నెల 14 కు వాయిదా వేసింది.తన తండ్రి హత్య జరిగి ఇన్ని రోజులు అవుతున్నా ఎలాంటి పురోగతి కనిపించడంలేదని సునీతా రెడ్డి విచారం వ్యక్తం చేశారు. సీబీఐ అధికారులకు బెదిరింపులు కూడా వస్తున్నాయని, అందుకే సుప్రీంకోర్టు పర్యవేక్షణలో కేసును విచారించాలని ఆమె తన పిటిషన్‌లో కోరారు. 2019 మార్చి 14 న వైఎస్ వివేకానందరెడ్డి పులివెందులలోని తన ఇంట్లో దారుణహత్యకు గురైన విషయం తెలిసిందే. ఇన్నేండ్లయినా కేసు విచారనలో ఎలాంటి పురోగతి లేకపోవడంతో వివేకా కుమార్తె సునీతరెడ్డి సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

# ఎంపీ రఘురామకు ఏపీ సీఐడీ నోటీసులు

అమరావతి : నరసాపురం ఎంపీ రఘురామకృష్ణంరాజుకు ఏపీ సీఐడీ పోలీసులు నోటీసు జారీ చేశారు. దిల్‌కుషా గెస్ట్‌హౌస్‌లో విచారణకు హాజరవ్వాలని ఏపీ సీఐడీ అధికారులు సూచించారు. తనకు ఏపీ సీఐడీ నోటీసులు ఇచ్చిన విషయాన్ని ధృవీకరించిన ఎంపీ.. విచారణకు తాను హాజరుకావడం లేదని స్పష్టం చేశారు.ఏపీ సీఐడీ పోలీసులు విచారణకు హాజరుకావాలంటూ ఎంపీ రఘురామ కృష్ణంరాజుకు నోటీసు ఇచ్చారు. దిల్‌కుషా అతిథిగృహంలో నిర్వహించే విచారణకు రావాలని ఆయనకు సూచించగా.. ఆయన విచారణకు హాజరయ్యేది లేదంటూ స్పష్టం చేశారు. దీనిపై ఈ నెల 16 వ తేదీనే సమాధానం ఇచ్చానని, మరోసారి విచారణకు హాజరుకావాల్సిన అవసరం తనకు కనిపించలేదన్నారు. హైదరాబాద్‌లో విచారణకు తనతో పాటు రెండు వార్తా చానళ్లకు కూడా నోటీసులు ఇవ్వాలని రఘురామ డిమాండ్ చేస్తున్నారు. తనకు ఒక్కడికే నోటీసు ఇవ్వడం కోర్టు ధిక్కరణ అవుతుందని చెప్పారు.ఏపీ ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించేలా వ్యవహరించారన్న అభియోగాలతో ఎంపీ రఘురామపై పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు. ఈ కేసులోనే అరెస్ట్ చేసి గుంటూరు తీసుకెళ్లగా.. అక్కడ సీఐడీ పోలీసుల తనపై దాడి చేశారని ఎంపీ ఆరోపించారు. దీంతో గుంటూరు జీజీహెచ్‌లో వైద్య పరీక్షలు నిర్వహించారు. రఘురామపై ఎలాంటి గాయాలు లేవిని వైద్యులు నివేదిక ఇచ్చారు. అనంతరం వైద్య పరీక్షల విషయంలో ఎంపీ రఘురామ సుప్రీంకోర్టును ఆశ్రయించగా.. సికింద్రాబాద్ ఆర్మీ దవాఖానలోకు తరలించాలని ఆదేశించింది. అప్పుడు రఘురామకు బెయిల్ మంజూరైంది. ఈ కేసులో విచారించేందుకు ఏపీ సీఐడీ నోటీసు ఇవ్వగా.. హైదరాబాద్‌లోనే విచారించేలా ఆదేశించాలని కోరుతూ రఘురామ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

## సంపాదకీయం

మంగళవారం 20-09-2022

# ఆరోగ్య విషయంలో లేని అప్రమత్తత

కోవిడ్ 19 మరణాల నివేదికలో ప్రపంచ దేశాలన్నీ ఘోరంగా విఫలమయ్యాయని లాన్సెట్ నివేదిక పేర్కొంది. లాన్సెట్ వెల్లడించిన నివేదిక ఆధారంగా ఐ హెచ్ ఎం ఇ అంచనా మేరకు 417 మిలియన్ల మంది ప్రజలు ఇన్ఫెక్షన్ కాగా 1.6 మిలియన్ల మంది భారతీయులు మరణించారు. ఇది జూలై 1-2021 నాటి నివేదిక కాగా, మొదటి రెండు సంవత్సరాల కోవిడ్ 19 ప్యాండమిక్ ప్రపంచవ్యాప్తంగా మరణాలను నివారించడంలో ప్రపంచ దేశాలు ఘోరంగా విఫలమైన కారణంగా ప్రజలు ఏమిజరుగుతుందో అర్థం చేసుకునేలోగా పిట్టల్ల రాలిపోయారని నివేదిక పేర్కొంది. ఘటన తీవ్రంగా కలిచివేసిందని. ప్రపంచవ్యాప్తంగా మరణాలను నివారించలేక పోయారని.లాన్సెట్ కోవిడ్ 19 కమిషన్ నివేదిక పేర్కొంది. ఒక అంచనా ప్రకారం 17.2 మిలియన్ల మంది మరణించారని అయితే కోవిడ్ మరణాలన్నిటినీ సక్రమంగా నమోదు చేయని కారణంగా వాస్తవ సంఖ్య ఇంకా ఎక్కువ ఉంటుందని నివేదిక విశద పరిచింది. కోవిడ్ నియంత్రణ విషయంలో ప్రపంచ దేశాలు సంప్రదింపుల సంప్రదాయాన్ని విస్మరించడమే ఇందుకు ప్రధాన కారణంగా నివేదిక పేర్కొంది. కోవిడ్ మహమ్మారిని నియంత్రించడంలో వైఫల్యం కారణంగానే అభివృద్ధి కుంటుపడి పురోగమనం నుంచి తిరోగమనం వైపు వేగంగా పయనించిందని లాన్సెట్ నివేదిక పేర్కొంది.యునైటెడ్ నేషన్స్ అభివృద్ధి లక్ష్యాలు ఎస్ డి జి ఎస్ పతనం కావడాన్ని ఉదాహరణగా పేర్కొంది. న్యూ లాన్సెట్ కోవిడ్19 కమిషన్ నివేదిక మేరకు కరోనా మహమ్మారి విజృంభించిన సమయంలో ప్రపంచ దేశాలు స్పందించిన తీరు అత్యంత నిరాశా జనకంగా ఉందని, వైరస్ వ్యాప్తిని నివారించడంలో ప్రపంచ దేశాల వైఫల్యాలకు పారదర్శకతలోపం, జాత్యాహంకారం, ప్రాజారోగ్యం పరిరక్షణ విషయంలో ప్రణాళికా రాహిత్యం కారణాలుగా ఆ నివేదిక పేర్కొంది. చాలా ప్రభుత్వాలు విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధత కనపరచలేదనీ బాదితుల పట్ల శ్రద్ధ వహించలేదనీ పేర్కొంది. అంతార్జాతీయంగా శాస్త్రజ్ఞుల మధ్య పరస్పర సహకారం లోపించడం కూడా కరోనా విస్తృత వ్యాప్తికి కారణమని పేర్కొంది. కోవిడ్19 అత్యవసర సమయం లో పరస్పర సహకారం తోనే కోవిడ్ కు ముగింపు మళ్ళీ భవిష్యత్తులో వచ్చే ఆరోగ్యపరమైన సవాళ్ళను,విపత్తులను ఎదుర్కోడం లో మనకు ఒక గుణపాఠం తీసుకోవాలని నివేదిక పేర్కొంది. దీర్ఘకాలిక ప్రణా ళిక తోనే సామాజిక ఆరోగ్యాన్ని పరిరక్షిస్తూ అభివృద్ధి పథంలో సాగాలని లాన్సెట్ నివేదికలో పేర్కొంది. కోవిడ్-19 మహమ్మారికి ముందు, ఆ తర్వాత అజిత్రోమైసిన్ వంటి యాంటీబయాటిక్స్‌ను భారతీయులు విచ్చలవిడిగా వినియోగించినట్టు ఓ అధ్యయనం వెల్లడించింది. వీటిలో అజిత్రోమైసిన్ అగ్రస్థానంలో ఉందని తెలిపింది. ఔషధాల్లోనియంత్రణ విషయంలో జాతీయ, రాష్ట్ర ఏజెన్సీల మధ్య సమన్వయం దేశంలో యాంటీబయాటిక్స్ లభ్యత, అమ్మకాలు, వినియోగాన్ని క్లిష్టతరం చేస్తుందని అధ్యయనం అభిప్రాయపడింది. "అనేక దేశాలతో పోలిస్తే భారత్‌లో యాంటీబయాటిక్స్ తలసరి ప్రైవేట్ రంగం వినియోగ రేటు చాలా తక్కువగా ఉన్నప్పటికీ విస్తృతంగా చూస్తే పెద్ద పరిమాణంలో ఉపయోగిస్తున్నారు.. వీటిని సాధ్యమైనంత తక్కువగా వాడాలి'' అని అధ్యయనం పేర్కొంది.న్యూఢిల్లీకి చెందిన పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా నిపుణుడు ఆష్నా మెహతా అందించిన సహకారాన్ని కూడా అధ్యయనం గుర్తించింది. దేశవ్యాప్తంగా యాంటీబయాటిక్స్ విక్రయాల గణాంకాలను నమోదుచేసే ప్రైవేట్ రంగ ఔషధ అమ్మకాల సంస్థ ఫార్మాట్రాక్ డేటాను విశ్లేషించినట్లు పరిశోధకులు తెలిపారు. యాంటీబయాటిక్స్ తలసరి ప్రైవేట్ సెక్టార్ వినియోగాన్ని లెక్కించడానికి నిర్వచించిన రోజువారీ మోతాదు ప్రామాణికంగా తీసుకుంది.2019లో మొత్తం రోజువారీ మోతాదు వినియోగం 5,071 మిలియన్లు.. దీనిని బట్టి 1,000 జనాభాకు 10.4 గా ఉందని తెలిపింది. "మొత్తం డ్రగ్స్ వినియోగంలో పన్నెండు యాంటీబయాటిక్‌లే 75% ఉన్నాయి.. అత్యధికంగా వినియోగించబడే యాంటీబయాటిక్ అజిత్రోమైసిన్ (640 మిలియన్ డిడిడిలు 12.6%) తర్వాత సెఫిక్సైమ్ (516 మిలియన్, 10.2%) నిలిచింది.. అజిత్రోమైసిన్ 500 ఎంజి టాబ్లెట్ల (384 మిలియన్ డిడిడిలు, 7.6%) తర్వాతి స్థానంలో సెఫిక్సైమ్ 200ఎంజి (331మిలియన్ డిడిడిలు, 6.5%) ఉంది'' అని పేర్కొంది. నిత్యవసర ఔషధాల జాతీయ జాబితాలో నమోదయిన డ్రగ్స్ వాటా 49 శాతం (2486 మిలియన్ డీడీడీలు); ఎఫ్‌డీసీఎస్ కంట్రిబ్యూషన్ 34.0% (1722 మిలియన్లు), ఆమోదం లేని ఫార్ములాల వాటా 47.1% (2408 మిలియన్ డిడిడి)" అని తెలిపింది. భారతదేశంలో 1,098 ప్రత్యేకమైన ఫార్ములాలు, 10,100 ప్రత్యేకమైన బ్రాండ్ల యాంటీబయాటిక్స్ ఉన్నాయని కూడా వివరించింది.

# ఏపీ కోసం..కమల దళం



### మల్టీ స్టారర్ ప్లాన్...

విజయవాడ, సెప్టెంబర్ 19,ఏపీలో బీజేపీ మల్టీ స్టారర్ సినిమా చేస్తోందా, అంటే అవుననే అంటున్నారు, ఆ పార్టీ పెద్దలు. కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి, మరీ ముఖ్యంగా, 2019 తర్వాత, బీజేపీ ఆంధ్ర ప్రదేశ్ లో ఎదుగేందుకు, అన్ని ప్రయత్నాలు, ప్రయోగాలు చేసింది. అయినా, ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా, పార్టీ ఎదిగిందీ లేదు.పెరిగిందీ లేదు.జాతీయ స్థాయిలో తారాజువ్వలా దూసుకుపోతున్నా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మాత్రం తడిసిన సీమ టపాసుల తుస్సు మంటోంది. చివరకు ఆటలో అరటి పండుగా మిగిలిపోయింది. ఈ నేపధ్యంలో బీజేపీ, ఇప్పుడు కొత్తగా మరో ప్రయోగాన్ని తెర మీదకు తెచ్చింది. అదే, మల్టీ స్టారర్ రాజకీయ చిత్రం. ఇంతకీ బీజేపీ చూపిస్తానంటున్న సినిమా ఏమిటి? ఆ కథేంటి? ఆ వివరాలలోకి వెళితే .. రంగులు పూసుకునే, వారికి రాజకీయాలు ఎందుకు ? ఇది ఇప్పుడు కాదు, ఎప్పుడో 80 వ దశకంలో, విశ్వవిఖ్యాత నందమూరి తారకరామా రావు, తెలుగు దేశం పార్టీ స్థాపించిన సమయంలో, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కోట్ల విజయభాస్కర రెడ్డి (?) ఈ వ్యాఖ్య చేశారు. నిజానికి, పెద్దాయన కోట్ల ఒక్కరే కాదు, కాంగ్రెస్ నాయకులు మాత్రమే కాదు, ఎన్టీఆర్ పొలిటికల్ ఎంట్రీ పై అప్పట్లో రాజకీయ విశ్లేషకులు కూడా చాలా వరకు అదే అభిప్రాయం వ్యక్తం చేశారుఅయితే, ఆ తర్వాత ఏమి జరిగింది, ఏమిటి అనేది చరిత్ర. ఎన్టీఆర్ పార్టీ స్థాపించిన 11 నెలలలోనే కాంగ్రెస్ పార్టీని చిత్తు చిత్తుగా ఓడించారు. తెలుగు వారి ఆత్మ గౌరవం సాక్షిగా ఆంధ్ర ప్రదేశ్ కాంగ్రెసేతర తొలి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆంధ్ర ప్రదేశ్ లో కాంగ్రెస్ పార్టీ ఏకచత్రాదిపత్యానికి గండి కొట్టారు.కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. తెలుగు దేశం పార్టీని రాష్ట్రంలో తిరుగులేని ప్రత్యామ్నాయ శక్తిగా నిలబెట్టారు. ఆ తర్వాత జాతీయ రాజకీయాల్లోనూ చక్రం తిప్పారు. జాతీయ స్థాయిలోనూ కాంగ్రెస్ వ్యతిరేక కూటమి ఏర్పాటులో కీలక భూమిక పోషించారు. ఒక విధంగా కాంగ్రెస్ ఈ రోజు అనుభవిస్తున్న దురవస్థకు, బీజం అప్పుడే..అక్కడే పడిందని, అక్కడి నుంచే ఇక్కడికి చేరిందని అంటారు. ఇప్పుడు ఉభయ తెలుగు రాష్ట్రాలలో ముఖ్యంగా ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాల్లో సినిమా సందడి ఎక్కువగా కనిపిస్తోంది. ముఖ్యంగా రాష్ట్ర రాజకీయాలలో కాలు పెట్టేందుకు,అంగుళం జాగా కోసం అష్ట కష్టాలు పడుతున్న బీజేపీ, మల్టీ స్టారర్ పొలిటికల్ పిక్చర్ ప్రయత్నాలలో ఉన్నట్లు తెలుస్తోంది. బహుశా ఇటునుంచి కాకపోతే, అటు నుంచి నరుక్కు రావాలనే సూత్రాన్ని కమల దళం ఫాలో అవుతుందో ఏమో కానీ, రాష్ట్రంలో ఎదిగేందుకు ఇంతవరకు చేసిన ప్రయత్నాలన్నీ బెడిసి కొట్టిన నేపధ్యంలో, ఇప్పుడు,కొత్త సినిమా ప్లాన్ చేస్తునట్లు తెలుస్తోంది. ఇందులో భాగంగానే సినిమా హీరోలకు కుల సమీకరణాలను జత చేసి కొత్త కథను సిద్ధం చేస్తోందని పార్టీ వర్గాల విశ్వసనీయ సమాచారంగా తెలుస్తోంది. కొద్ది రోజుల క్రితం కేంద్ర హోం మంత్రి అమిత షా హైదరాబాద్ లో జూనియర్ ఎన్టీఆర్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఇంచుమించుగా రెండు గంటలకు పైగానే ఆ ఇద్దరు మాట్లాడుకున్నారు. అమిత్ షా ఒక సినిమా హీరోతో అంత సేపు అది కూడా ఢిల్లీ తిరుగు ప్రయాణాన్ని వాయిదా వేసుకుని మరీ మాట్లాడారంటే, ఎవరు అవునన్నా, కాదన్నా ఆ భేటీకీ రాజకీయ ప్రాధాన్యత లేకుండా పోదు. సరే, అన్నిగంటలు ఆ ఇద్దరు ఏమి మాట్లాడుకున్నారు, ఏమిటి, అన్నది ఎలా ఉన్నా, రాజకీయ వర్గాల్లో మాత్రం, ఆ భేటి వెనక ఏదో ఉందనే ప్రచారం చర్చ అయితే ఇప్పటికీ జోరుగా సాగుతోంది. మరో వంక ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న, జన సేన అధినేత పవన్ కళ్యాణ్ ఇప్పటికే బీజేపీతో కలిసి ప్రయాణం చేస్తున్నారు. అదలా ఉంటే, ఇప్పుడు జూనియర్ ఎన్టీఆర్, జనసేన అధ్యక్షుడు, మెగా బ్రదర్ పవన్ కళ్యాణ్ మధ్య మరో 'శిఖరాగ్ర' సమావేశం ఏదో జరగనుందనే వార్తలు వినిపిస్తున్నాయి. అయితే, ఈ భేటీ అమిత్ షా తో జూనియర్ భేటీకి కొనసాగింపా లేక ఇది ఇంకోటా అనేది ఇంకా క్లియర్ కాలేదు. కానీ ఈ ఇద్దరి భేటీ కూడా రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. జూనియర్ ఎన్టీఆర్ పవన్ కళ్యాణ్ భేటీ అంతర్యం ఏమిటనే విషయంలో సస్పెన్స్ కొనసాగుతోంది. సినిమా రిలీజ్ ముందు అభిమానుల్లో ఎలాంటి టెన్షన్ ఉంటుందో ఇప్పుడు, ఆ ఇద్దురు ఎందుకు కలుస్తున్నారు, ఏమి మాట్లాడుకుంటారు? అనే విషయంలోనూ అలాంటి టెన్షనే కనిపిస్తోంది. మరో వంక కేంద్ర రక్షణ శాఖ మంత్రి, రాజ్ నాథ్ సింగ్ ఇటీవల కన్నుమూసిన ప్రముఖ నటుడు, కేంద్ర మాజీ మంత్రి కృష్ణం రాజు కుటుంబాన్ని, పరామర్శించారు. పనిలో పనిగా, కృష్ణం రాజు సోదరుని కుమారుడు, హీరో ప్రభాస్ తో ప్రత్యేకంగా సమావేశమయ్యారు.నిజానికి ప్రభాస్ చాలా కాలంగా బీజేపీ పెద్దలతో టచ్ లోనే ఉన్నారు. గతంలో కృష్ణం రాజు వెంట ఢిల్లీ వెళ్లి ప్రధాని మోడీతో సమావేసమయ్యారు. అప్పట్లోనే ఆయన బీజేపీలో చేరుతున్నారనే ప్రచారం జరిగింది. అయితే, ప్రభాస్ ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగానే ఉంటున్నారు. ఇపుడు బీజేపీ, జూనియర్ ఎన్టీఆర్, పవన్ కళ్యాణ్, ప్రభాస్ కాంబినేషన్ లో మల్టీ స్టారర్ చిత్రాన్ని నిర్మించే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఇందుకు ఇటీవల రాజ్య సభకు నామినేట్ అయిన సినిమా రచయిత విజయేంద్ర ప్రసాద్ కుటుంబ సహకారం కూడా ఉందని అంటున్నారు. అందుకే, బీజేపీ జాతీయ నాయకులు ఎవరు రాష్ట్రానికి వచ్చినా, సినిమా హీరోల మీద ఫోకస్ పెడుతున్నారని అంటున్నారు. అయితే, బీజేపీ తయారు చేసినట్లు చెపుతున్న స్క్రిప్ట్ చూస్తే, ఆ ముగ్గురు హీరోలకు, ముఖ్యంగా యువతలో ఉన్న ఫ్యాన్ ఫాలోయింగ్ తో పాటు, సామాజిక, కుల సమీకరణాలను కూడా పరిగణలోకి తీసుకున్నట్లు చెపుతున్నారు. జూనియర్ ఎన్టీఆర్ విషయం అయితే చెప్పనే అక్కరలేదు. ఆయనకు, అన్ని సామాజిక వర్గాలలోనూ అభిమానులు ఉన్నారు. రాజకీయంగా చూసినప్పుడు, ఎన్టీఆర్ మనవడిగా, సహజంగానే కమ్మ సామాజిక వర్గం యువతలో ఆయనకు ప్రత్యేక క్రేజుంది. అలాగే మెగా ఫ్యామిలీకి చెందిన పవన్ కళ్యాణ్ కు కాపు సామాజిక వర్గంలో ప్రత్యేక స్థానముంది. ఇక క్షత్రియ సామాజిక వర్గానికి చెందిన ప్రభాస్ కు ఆ సామాజిక వర్గంలో ఒక ప్రత్యేక స్థానమే ఉంది. ఇలా ప్రధాన సామాజిక వర్గాలను తమ వైపు తిప్పుకునేదుకు బీజేపీ మల్టీ స్టారర్ రాజకీయ చిత్రాన్ని తెరకెక్కిస్తోందని అంటున్నారు.అయితే, పవన్ కళ్యాణ్ అయితే ఆల్రెడీ కాల్ షీట్స్ ఇచ్చేశారు, సొంతంగా పార్టీ పెట్టుకుని బీజేపీతో పొత్తు పెట్టుకున్నారు. కానీ, జూనియర్ ఎన్టీఆర్, ప్రభాస్, ఇప్పుడు ప్రత్యక్ష రాజకీయాల్లోకి వస్తారా? ఒక్క తెలుగులోనే కుండా పాన్ ఇండియా చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉన్న ఆ ఇద్దరు, ఇప్పుడే పొలిటికల్ ఎంట్రీ ఇస్తారా? అంటే డౌటే .. అంటున్నారు.

# ధర్మారెడ్డికి లైన్ క్లియర్

తిరుమల, సెప్టెంబర్ 19,తిరుమల తిరుపతి దేవస్థానం ఇంఛార్జ్ కార్యనిర్వహణాధికారిగా ధర్మారెడ్డిని నియమించడాన్ని సవాల్ చేస్తూ.. హైకోర్టుకు వెళ్లిన వారికి ఇప్పుడు సీన్ రివర్స్ అయ్యింది. సర్వీస్ మ్యాటర్స్‌తో సంబంధంలేని వారు కూడా ఇంఛార్జ్ ఈవోను ఇబ్బంది పెట్టాలని చూడటం.. వారికి కోర్టులో షాక్ తగలడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది. గత మే నెలలో టీటీడీ ఈవో జవహర్‌రెడ్డిని బదిలీచేసి అడిషనల్ ఈవోగా ఉన్న ధర్మారెడ్డిని ఇంఛార్జ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌గా నియమించింది ప్రభుత్వం. ధర్మారెడ్డికి తిరుమల తిరుపతి దేవస్థానంపై సమగ్ర అవగాహన ఉంది. అప్పటికే అడిషనల్ ఈవో హోదాలో కొండపై దళారి వ్యవస్థకు చెక్ పెట్టారు. సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇవ్వడం.. సంస్కరణలు చేపట్టడంతో ఆయనకే పూర్తిగా పగ్గాలు ఇచ్చింది రాష్ట్ర సర్కార్. కానీ.. ఈ ప్రయత్నాలను అడ్డుకోవాలని చూశారు కొందరు. దేవాదాయశాఖ చట్టంలోని సెక్షన్ 107 ప్రకారంకలెక్టర్‌గా పనిచేసిన ఐఏఎస్ కే టీటీడీ ఈవో గా బాధ్యతలు అప్పగించాలని కోర్టుకెళ్లారు. ధర్మారెడ్డి నియామకంపై అభ్యంతరం తెలిపారు. రెండుపక్షాల వాదనలు విన్న హైకోర్టు ధర్మాసనం స్పష్టమైన తీర్పు ఇవ్వడంతో.. కోర్టుకెళ్లిన వారికి షాక్ తగిలింది.1991 బ్యాచ్ సివిల్ సర్వీసెస్ అధికారి అయిన ధర్మారెడ్డి గతంలో అహ్మదాబాద్, చెన్నై కంటోన్మెంట్‌లలో చీఫ్ ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్‌గా , హోం అఫైర్స్ డిప్యూటీ సెక్రటరీగా విధులు నిర్వహించారు. 2004లోనే టీటీడీ జేఈవోగా, 2006లో గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్‌గా, 2010లో సమాచారశాఖ అడిషనల్ కమిషనర్‌గా, 2015లో హోంమంత్రిత్వశాఖలో పనిచేసి.. 2019లో మరోసారి టీటీడీకి వచ్చారు. అడిషనల్ ఈవోగా బాధ్యతలు చేపట్టారు. కేంద్ర సర్వీసెస్‌లో జాయింట్ సెక్రటరీ హోదాలో పనిచేయడంతో.. అది రాష్ట్ర సర్వీసులో సెక్రటరీ హోదాతో సమానమని కోర్టుకు తెలిపారు. సెక్రటరీ అంటే.. కలెక్టర్ కంటే పెద్ద పోస్టే అని చెప్పడంతో.. ఆ వాదనతో న్యాయస్థానం ఏకీభవించింది. కేంద్ర, రాష్ట్ర సర్వీసుల్లో ఎక్కడ పనిచేసినా సివిల్ సర్వీసెస్ అధికారులనుటీటీడీ ఈవోగా నియమించడానికి అర్హులని కోర్టు స్పష్టం చేసింది. ఇప్పటి వరకు ఇంఛార్జ్ ఈవో హోదాలో ఉన్న ధర్మారెడ్డిని.. హైకోర్టు తీర్పు తర్వాత పూర్తిస్థాయి ఈవోగా నియమించడానికి కూడా లైన్ క్లియరైందని చర్చ నడుస్తోంది. తిరుమల తిరుపతి దేవస్థానంలో అక్రమార్కులకు ధర్మారెడ్డి చెక్ పెట్టడంతో.. అలాంటి వాళ్లంతా ఏకమయ్యారు. ఆయన్ని టీటీడీ నుంచి పంపించేయాలని చూశారు. కానీ హైకోర్టు తీర్పుతో వాళ్లంతా కుదేలైన పరిస్థితి. జూన్‌లోనే ధర్మారెడ్డి డెప్యుటేషన్ ముగిసిపోతుందని.. తిరిగి సెంట్రల్ సర్వీసుకు వెళ్లిపోతారని ఆవర్గం భావించిందట. అయితే టీటీడీలో అనేక సంస్కరణలు చేపట్టిన ధర్మారెడ్డిని మరికొంతకాలం ఈవోగా కొనసాగించాలని సీఎం జగన్ అభిప్రాయ పడుతున్నారట. ధర్మారెడ్డి పదవీకాలాన్ని పొడిగించాలని స్వయంగా సీఎం జగన్ కేంద్రాన్ని కోరడాన్ని ఈ సందర్భంగా ప్రస్తావిస్తున్నారు. ఇంతలో అదనపు ఈవోగా మరో రెండేళ్లు ధర్మారెడ్డి పదవీకాలాన్ని పొడిగిస్తూ ఉత్తర్వులు వచ్చాయి. ఇప్పుడు ప్రభుత్వం ముందు ఉన్న న్యాయపరమైన అడ్డంకులు కూడా తొలిగిపోయి.. ఈవో పోస్టుపై మరింత స్పష్టత వచ్చింది. ధర్మారెడ్డికి పూర్తిస్థాయి ఈవోగా బాధ్యతలు అప్పగిస్తే.. కొండపై అక్రమాలకు చేయాలనే తలంపే ఎవరికీ రాదని.. అలాంటి ఆలోచనలో ఉన్నవాళ్లంతా చాప చుట్టేస్తారని ప్రచారం జరుగుతోంది. మొత్తానికి ధర్మారెడ్డికి వ్యతిరేకంగా కోర్టుకెళ్లిన వారికి గట్టి మొట్టికాయే పడిందని టీటీడీ వర్గాల్లో చర్చ సాగుతోంది

# ఎమ్మెల్యేకు ఇంటి పోరు

కాకినాడ, సెప్టెంబర్ 19, పొన్నాడ సతీష్. ముమ్మడివరం ఎమ్మెల్యే. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైసీపీ అధ్యక్షుడు కూడా. 2009లో తొలిసారి ముమ్మిడివరం నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన.. రాష్ట్ర విభజన తర్వాత 2014 ఎన్నికలకు దూరంగా ఉన్నారు. 2019 ఎన్నికల ముందు నియోజకవర్గ ఇంఛార్జిని కాదని ఆయనను పార్టీలోకి ఆహ్వానించి టికెట్ ఇచ్చింది వైసీపీ. ఇదంతా బాగానే ఉన్నా? కోనసీమ జిల్లాకు అంబేద్కర్ పేరు ప్రతిపాదించిన సమయంలో అమలాపురంలో అల్లర్లు జరిగాయి. అప్పుడు మంత్రి విశ్వరూప్‌తోపాటు ఎమ్మెల్యే సతీష్ ఇంటిని కూడా ఆందోళనకారులు తగులబెట్టారు. దీంతో ఒక్కసారిగా చర్చల్లోకి వచ్చారు సతీష్.మత్స్యకార సభ కోసం సీఎం జగన్ ముమ్మిడివరం వచ్చిన సమయంలో జిల్లాకు అంబేద్కర్ పేరు పెట్టాలని కొందరు వినతిపత్రం ఇచ్చారు. ఆ సమయంలో ఎమ్మెల్యే సతీష్ కాస్త చొరవ తీసుకున్నారన్నది ఆందోళనకారుల వాదన. అందుకే అమలాపురం అల్లర్లలో ఎమ్మెల్యే ఇంటిని కూడా టార్గెట్ చేశారనే చర్చ ఉంది. అల్లర్లలో అన్ని పార్టీల వారూ ఉన్నారు. వారిపై పోలీసులు కేసు నమోదు చేయడం.. కొందరిని అరెస్ట్ చేయడం చకచకా జరిగాయి. ఆ ఎసిపోడ్ మొత్తం క్లోజ్ అయిందని అనుకుంటున్నా.. ఎమ్మెల్యే సతీష్ మాత్రం దాని నుంచి బయటకు రాలేకపోతున్నారట. ఏ కార్యక్రమంలో పాల్గొన్నా.. ఏం మాట్లాడాలని అనుకున్నా.. తిరిగి తిరిగి అక్కడికే వస్తున్నారట. ఆ విషయంలో నా తప్పేమీ లేదని వివరణ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నారట.ఇటీవల జరిగిన ఓ ప్రైవేట్ కార్యక్రమంలో పొన్నాడ సతీష్ చేసిన కామెంట్స్ ప్రస్తుతం చర్చగా మారాయి. కోనసీమ ప్రజలకు ఆవేశం.. ఆనందం రెండూ ఎక్కువే. ఆనందం వస్తే నెత్తిన పెట్టుకుంటారు. ఆవేశం వస్తే ఇల్లు తగలబెట్టేస్తారు అని వ్యాఖ్యానించారు పొన్నాడ. అయితే రాజకీయంగా తన భవిష్యత్ డ్యామేజీ కాకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారని అభిప్రాయపడేవాళ్లూ ఉన్నారు. అమలాపురం అల్లర్ల తర్వాత అమలాపురంలో మంత్రి విశ్వరూప్‌కు నిరసన సెగ తగిలింది. నాయకులు పార్టీల వారీగా కాకుండా సామాజికవర్గాల వారీగా విడిపోయారు. అలాంటి పరిస్థితి తనకు ఎదురవుతుందేమోనని ఎమ్మెల్యే సతీష్ టెన్షన్ పడుతున్నారట. దీనికితోడు ముమ్మిడివరంలో కూడా కొందరు ద్వితీయశ్రేణి నాయకులు ఎమ్మెల్యేతో గ్యాప్ మెయింటైన్ చేస్తున్నారట. తమ వాళ్లు జైల్లో మగ్గడానికి ఎమ్మెల్యే సతీష్ కూడా ఒక కారణమని ఓపెన్‌గానే కామెంట్స్ చేస్తున్నారట. అది తెలిసినప్పటి నుంచి రూటు మార్చేశారన్నది స్థానికంగా వినిపిస్తున్న టాక్.ప్రస్తుతం సమస్యను సున్నితంగా డీల్ చేసే పనిలో పడ్డారు ఎమ్మెల్యే సతీష్. రాజకీయంగా ఎలాంటి ఇబ్బందులు ఎదురుకాకుండా కొత్త ఫార్ములా అప్లయ్ చేస్తూ.. సెంటిమెంట్‌కు ఆయింట్మెంట్ రాసే పనిలో పడ్డారు. తరచూ దానిపైనే చర్చ చేసి.. అందులో ఇన్వాల్వ్ అయిపోయి బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ ప్లే చేస్తున్నారు

# నల్లమల్లో భారీగా పెరిగిన ఆడపులులు

కర్నూలు సెప్టెంబర్ 19, నల్లమల అడవుల్లో మగ పులులకంటే ఆడ పులులే ఎక్కువ ఉన్నట్లు నిర్ధారణ అయింది. నాగార్జున సాగర్ ? శ్రీశైలం టైగర్ రిజర్వు ప్రాంతంలో 2022 సంవత్సరం పులుల గణనలో ఈ విషయం స్పష్టమైంది. మొత్తం 73 పులులు ఉన్నట్లు కెమెరా ట్రాప్‌ల ద్వారా గుర్తించారు. అందులో 49 ఆడ పులులే. 21 మాత్రమే మగ పులులు ఉన్నాయి. మూడు పులులు ఆడవో, మగవో గుర్తించలేకపోయారు. 2014లో రాష్ట్ర విభజన సమయానికి నల్లమలలో 37 పులులే ఉన్నాయి.అటవీ శాఖ సంరక్షణ చర్యలు పటిష్టంగా ఉండడంతో వాటి సంఖ్య అనూహ్యంగా 73కి పెరిగింది. ఉమ్మడి కర్నూలు, ప్రకాశం జిల్లాల్లోని ఆత్మకూరు, నాగలూటి, శ్రీశైలం, దోర్నాల ప్రాంతంలో (బ్లాక్?1) 18 పులులుంటే అందులో 6 మాత్రమే మగవి. 11 ఆడ పులులు. ఒక పులి లింగ నిర్ధారణ కాలేదు. బైర్లూటి, వెలిగోడు, నంద్యాల, గుండ్లబ్రహ్మేశ్వరం, బండి ఆత్మకూరు, చలమ, గుండ్లకమ్మ, తురిమెళ్ల ప్రాంతంలో (బ్లాక్?2) 26 పులులుంటే 8 మాత్రమే మగవి. 17 ఆడ పులులు. ఒక పులి ఆడదో, మగదో గుర్తించలేదు.ఉమ్మడి ప్రకాశం, గుంటూరు జిల్లాల పరిధిలోని జీవీ పల్లి, వై పాలెం, వీపీ సౌత్ ప్రాంతాల్లో (బ్లాక్?3) 20 పులులుంటే ఆడ పులుల సంఖ్య 15. మగ పులులు 5 మాత్రమే. ఇక్కడ ఒక మగ పులికి మూడు ఆడ పులులున్నాయి. కొత్తగా విస్తరించిన ఉమ్మడి కర్నూలు, ప్రకాశం, వైఎస్సార్ జిల్లాల పరిధిలోని రుద్రవరం, చలమల, గిద్దలూరు, ఒంటిమిట్ట, సిద్ధవటం, కడప, రాయచోటి, బద్వేల్, ఓనిపెంట,పోరుమామిళ్ల అటవీ ప్రాంతంలో (కొత్త కారిడార్) మొత్తం 9 పులులు ఉంటే రెండు మాత్రమే మగవి. 6 పులులు మగవి. ఇక్కడ ఒక మగ పులికి మూడు ఆడ పులులున్నాయి. ఒకదాని లింగ నిర్ధారణ చేయడం కుదరలేదు. ప్రతి పులి ప్రత్యేకతను గుర్తిస్తారు నాగార్జున్‌సాగర్ ? శ్రీశైలం టైగర్ రిజర్వులోని ఆత్మకూరు, మార్కాపురం, నంద్యాల, గిద్దలూరు, రాజంపేట, ప్రొద్దుటూరు, కడప అటవీ డివిజన్లలో 905 ప్రదేశాల్లో 1800కిపైగా అధునాతన మోషన్ సెన్సార్ కెమెరాలు అమర్చారు. ప్రతి 4 చదరపు కిలోమీటర్లకు రెండు కెమెరాలు పెట్టారు. పులులు వెళ్లే ప్రధాన దారుల్లో రెండు వైపులా రెండు జతల కెమెరాలు అమర్చారు.ఇవి వాటి పరిధిలో ఏ వస్తువు కదిలినా ఫొటోలు తీస్తాయి. అలా తీసిన లక్షలకుపైగా ఫొటోలను ఒక ప్రత్యేక సాఫ్ట్‌వేర్ ద్వారా విశ్లేషించి పులుల సంఖ్య, ఆ తర్వాత మిగిలిన జంతువులను లెక్కిస్తారు. పులి చర్మంపై ఉండే చారలు మన చేతి రేఖల్లానే ప్రత్యేకంగా ఉంటాయి. రెండు వైపులా చారలను గుర్తించి వాటి ద్వారా పాత పులులు, కొత్తగా కనిపించిన పులులను లెక్కిస్తారు.పులుల్ని వాటి అడుగు జాడల (పగ్ మార్క్) ఆధారంగా గుర్తిస్తారు. ఆ అడుగుల్ని బట్టే అవి ఆడవో, మగవో నిర్ధారిస్తారు. మగ పులి అడుగు చతురస్రాకారంలో ఉంటుంది. ఆడ పులి అడుగు దీర్ఘ చతురస్రాకారంలో ఉంటుంది. మగ పులి కాలి మడమ పెద్దగా, ఆడ పులి మడమ చిన్నగా ఉంటుంది.

# కాకినాడ నుంచి రఘురామ పోటీ..?

కాకినాడ, సెప్టెంబర్ 19, వైసీపీ ఎంపీ రఘురామ కృష్ణరాజుకు టీడీపీ నుంచి టిక్కెట్ దాదాపుగా ఖరారయింది. దీంతో ఆయన అప్పుడే అక్కడ పని మొదలు పెట్టేశారంటున్నారు. వచ్చే ఎన్నికల్లో కాకినాడ పార్లమెంటు సభ్యుడిగా ఆయన పోట ?చేయడం ఖాయంగా కనిపిస్తుంది. అందుకే రాజీనామా చేస్తానని చెప్పిన రఘురామ కృష్ణరాజు ఆ ఊసే మరిచారన్నది పొలిటికల్ సర్కిళ్లల్లో వినిపిస్తున్న టాక్. విశ్వసనీయ సమాచారం ప్రకారం వచ్చే ఎన్నికల్లో ఎవరితో పొత్తు ఉన్నా కాకినాడ సీటులో పోటీ చేయాలని, ఇప్పటి నుంచే గ్రౌండ్ వర్క్ చేసుకోవాలని రఘురామ కృష్ణరాజుకు చంద్రబాబు సూచించారని తెలుస్తోంది. గతంలో కృష్ణంరాజు.... కాకినాడలో టీడీపీ, జనసేన బలంగా ఉంది. 1998 లో జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో కృష్ణంరాజు కాకినాడ నుంచే విజయం సాధించారు. అందుకే రఘురామ కృష్ణరాజును ఎవరితో పొత్తు ఉన్నా కాకినాడ నుంచి పోటీ చేయాలని చంద్రబాబు డిసైడ్ చేశారంటున్నారు. ఇక్కడ రఘురామ కృష్ణరాజు పోటీ చేస్తే గెలిచే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయని చంద్రబాబు చేయించుకున్న సర్వేల ద్వారా తేలిందని చెబుతున్నారు. రఘురామ కృష్ణరాజు కూడా అందుకు సిద్ధంగానే ఉన్నానని తెలపడంతో ఆయనకు కాకినాడ ఎంపీ సీటు టీడీపీ నుంచి ఖరారయిందంటున్నారు. అందుకే ఆయన గత కొంత కాలంగా చాపకింద నీరులా కాకినాడలో పనిచేసుకుంటున్నారని తెలిసింది. ఆయన అక్కడి లోకల్ మీడియాతో టచ్ లో ఉండి తనకు అనుకూలంగా ఇప్పటి నుంచే ప్రచారాన్ని చేసుకుంటున్నారని వినికిడి. ప్రస్తుతం నరసాపురం లోక్ సభ నియోజకవర్గానికి రఘురామ కృష్ణరాజు ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే వచ్చే ఎన్నికల్లో నరసాపురం లోక్‌సభ స్థానాన్ని పొత్తు కుదిరితే జనసేనకు లేకుంటే టీడీపీ మాత్రమే పోటీ చేయాలని భావిస్తుంది. అక్కడ వెంకట శివరామరాజు (కలవపూడి శివ) ఉన్నారు. అందుకే రఘురామ కృష్ణరాజును నరసాపురం నుంచి కాకినాకు షిఫ్ట్ చేయాలన్నది చంద్రబాబు ఆలోచనగా ఉంది. రఘురామ కృష్ణరాజుకు కూడా ఇదేమీ పెద్ద కష్టం కాదు. గతంలో కృష్ణంరాజు గెలవడం, ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో టీడీపీ, జనసేన బలంగా ఉండటం కూడా ఆయన అంగీకారానికి కారణంగా చెబుతున్నారు. నరసాపురం సొంత నియోజకవర్గమైనా ఎంపీగా ఎక్కడి నుంచైనా పోటీ చేసే వీలుండటంతో ఆయన అంగీకరించారంటున్నారు.

# గుడివాడకు దేవినేని ఉమా...

విజయవాడ, సెప్టెంబర్ 19, వైసీపీకి, ఆ పార్టీలోని కొందరు కీలక నేతలకు ముఖ్యంగా గుడివాడ ఎమ్మెల్యే కొడాలి నాని లాంటి వారికి వచ్చే ఎన్నికల్లో ముకుతాడు వేసి, టీడీపీని పంచకళ్యాణి గుర్రంలా పరుగెత్తించాలని ఆ పార్టీ అధినేత చంద్రబాబు వ్యూహాలు చురుగ్గా రచిస్తున్నారు. విర్రవీగి అసభ్యంగా మాట్లాడుతున్న కొడాలి నాని మెడలో గుడివాడ బరిలోనే గుదిబండ వేసి మరీ టీడీపీ జెండా రెపరెపలాడించాలని టీడీపీ అధిష్టానం ఉవ్విళ్లూరుతోంది. ఈ క్రమంలో గుడివాడలో అమలు చేయాల్సిన ఎన్నికల వ్యూహాలపై ఇప్పటి నుంచే కసరత్తులు చేస్తోంది. ఈ నేపథ్యంలో టీడీపీలో బలమైన నేతగా, వైసీపీకి దీటుగా జవాబు చెప్పగల నేతగా పేరున్న మాజీ మంత్రి దేవినేని ఉమను గుడివాడ బరిలో దింపాలనే యోచన చంద్రబాబు చేస్తున్నారని తెలుస్తోంది.గుడివాడలో బలమైన అభ్యర్థి ఉంటే కొడాలి నానిని మట్టి కరిపించవచ్చని, 'కొడాలి ఓటమి మిషన్' సక్సెస్ అవుతుందన్న భావన టీడీపీ వర్గాల్లో బలంగా వ్యక్తం అవుతోందని సమాచారం. ఈ క్రమంలోనే పార్టీ అధినేత చంద్రబాబు కూడా దేవినేనికి గుడివాడ టికెట్ ఇచ్చి, సీటు గెలుచుకువచ్చే బాధ్యతలు అప్పగించాలనే యోచన చేస్తున్నారంటున్నారు. కొడాలి నానికి దేవినేని ఉమ అయితే.. సమ ఉజ్జీ అవుతారని, ఉమ గెలుపు తథ్యం అవుతుందని చంద్రబాబు భావిస్తున్నారని ఆ పార్టీ వర్గాలు చెబుతున్నాయి.గుడివాడలో కొడాలి నానిని ఓడించడం, టీడీపీకి విజయం సాధించడం ఆ పార్టీ నేతల ముందు ఉన్న ముఖ్యమైన లక్ష్యంగా ఉంది. కొడాలి నానిని ఓడించడం కృష్ణా జిల్లా టీడీపీ నేతలే కాకుండా.. ఆ పార్టీ కూడా ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోందని అంటున్నారు. తెలుగుదేశం అధినేత సహా, పార్టీలోని పెద్దలపై నోరు పారేసుకుని మరీ విమర్శలు, ఆరోపణలు



చేస్తున్న కొడాలి నానికి గుణపాఠం చెప్పే కార్యాచరణతో టీడీపీలోని కీలక నేతలు ఇప్పటికే వడివడిగా అడుగులు వేస్తున్నారని తెలుస్తోంది. కొడాలిపై ఫోకస్ పెట్టిన క్రమంలో టీడీపీలో కీలకమైన చర్చ కొనసాగుతోందంటున్నారు. ఈ చర్చల్లో భాగంగా కొడాలి నానికి గుడివాడ నియోజకవర్గం టీడీపీ ఇన్ చార్జి, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు దీటుగా బదులిస్తారా? లేక మరింత బలమైన నేతను బరిలో దింపాలా అన్న విషయం తెరమీదకు వచ్చిందంటున్నారు. ఈ చర్చల క్రమంలోనే గుడివాడ నుంచి దేవినేని ఉమను బరిలో దింపితే ఫలితం అనుకూలంగా వస్తుందనే ధీమా పార్టీ నేతలలో వ్యక్తమైందని అంటున్నారురావి వెంకటేశ్వరరావు గతంతో పోల్చుకుంటే.. ఇప్పుడు మరింత యాక్టివ్ అయ్యారు. అయినప్పటికీ రావి వెంకటేశ్వరరావు స్పీడు రానున్న ఎన్నికల్లో కొడాలి నానిపై విజయం సాధించేందుకు సరిపోదనే అభిప్రాయం స్థానిక తెలుగు తమ్ముళ్లలో వ్యక్తమైందని సమాచారం. టీడీపీపై, టీడీపీ నేతలపై కొడాలి నాని చేసిన వ్యాఖ్యలు.. ఆయన ఇమేజ్ ని చాలా వరకూ తగ్గించిందని, అయినప్పటికీ.. చిన్న పామునైనా పెద్ద కర్రతోనే కొట్టాలన్నట్లు దేవినేని ఉమతో చెక్ చెప్పాలనే అభిప్రాయం టీడీపీ అధినేతకు కూడా వచ్చిందని చెబుతున్నారు. ఇదే అభిప్రాయం పలువురు టీడీపీ నేతల్లో కూడా కలిగిందని తెలుస్తోంది. అందుకే ప్రత్యేకంగా కృష్ణా జిల్లాలోని అనేక మంది కార్యకర్తలు, ముఖ్యమైన నేతలు కూడా దేవినేని ఉమ పేరును పార్టీ చీఫ్ చంద్రబాబుకు సూచిస్తున్నారంటూ పార్టీ వర్గాల్లో వినిపిస్తోంది.నిజానికి దేవినేని ఉమ గతంలో మంత్రిగా ఉన్నప్పుడు కృష్ణా జిల్లాతో మరీ ముఖ్యంగా గుడివాడ నియోజకవర్గంలోని అనేక మంది పార్టీ నేతలతో సన్నిహిత సంబంధాలు ఉన్నాయి. ప్రస్తుతం ఎన్టీఆర్ జిల్లా పరిధిలో ఉన్న దేవినేని ఉమ గతంలో ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పనిచేశారు. దాంతో పాటు ఉమ్మడి కృష్ణా జిల్లా టీడీపీ విస్తృత సమావేశంలో దేవినేని ఉమ చేసిన ప్రసంగం, తొడగొట్టి మరీ కొడాలి నానికి చాలెంజ్ విసరడంపై ఆ పార్టీ గుడివాడ నేతలు ప్రధానంగా చర్చించుకుంటున్నారు. ఈ విషయాలన్నీ విశ్లేషించుకుంటే.. బూతుల మాజీ మంత్రి కొడాలికి సరైన ప్రత్యర్థి దేవినేని ఉమ అవుతారని, లెక్క సరిపోతుందని అంటున్నారు. 'మాహిష్మతీ ఊపిరి పీల్చుకో.. నా కొడుకు వచ్చాడు.. బాహుబలి తిరిగొచ్చాడు' అని బాహుబలి సినిమాలో దేవ సేన అన్నట్లు.. 'గుడివాడా ఊపిరి పీల్చుకో.. కొడాలి నాని కోరలు పీకేందుకు దేవినేని ఉమ వస్తున్నాడు' అని టీడీపీ శ్రేణులు సంబరపడుతున్నాయి.

## బీజేపీఉనికిని చాటుకునేందుకు తెగ ప్రయత్నం

విజయవాడ, సెప్టెంబర్ 19, ఏపీలో బీజేపీ తన ఉనికిని చాటుకునేందుకు తెగ ప్రయత్నం చేస్తోంది. రాష్ట్రంలో వైసీపీ, టీడీపీలు చేస్తున్న రాజకీయాలను ప్రజాక్షేత్రంలో ఎండగట్టడమే లక్ష్యంగా ఏపీ బీజేపీ ప్రజాపోరుకు సన్నద్ధమైంది. విజయవాడలో ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోమూవీర్రాజు ఈ యాత్రను ప్రారంభించారు. 2024 ఎన్నికలు ప్రధానంగా రాష్ట్ర వ్యాప్తంగా ఐదు వేల బహిరంగ సభలను నిర్వహించేందుకు ప్లాన్ చేసింది. ఏపీ రాజకీయాల్లో ప్రత్యామ్నాయ శక్తిగా ఎదగాలని బలంగా కోరుకుం టున్న భారతీయ జనతా పార్టీ ఆ దిశగా పావులు కదపడం ప్రారంభించింది.2024 లక్ష్యంగా రాజకీయ పార్టీలు ప్రణాళికలు దశలోనే ఉండిపోగా?. కమలదళం మాత్రం కదన రగంలోకి దూకింది. దశ, దిశ లేని రాజకీయాలు కారణంగా ఆంధ్రప్రదేశ్ కు తీరని నష్టం జరుగుతుందని ఆరోపిస్తున్న ఆ పార్టీ?.ఇదే విషయం ప్రజలకు చెప్పేందుకు పోరుయాత్ర కు సిద్ధమైంది. అక్టోబర్ 2 వరకు దాదాపు 15 రోజుల పాటు ఆపార్టీ ముఖ్య నాయకత్వం అంతా ప్రజాలతో ఉండనుంది. 175 ని యోజకవర్గాల పరిధిలో ఐదు వేల మీటింగ్ లు నిర్వహించనుంది. రాజధాని, పోలవరం సహా కీలకమైన అంశాల్లో కేంద్రం నుంచి రాష్ట్రంకు వచ్చిన నిధులు, సహాయ సహకారాలు? వాటిని సమర్ధవంతంగా వినియో గించుకోవడంలో గత,ప్రస్తుత ప్ర భుత్వాల వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్లడమే ప్రజాపోరు యాత్ర అజెండా అంటున్నారు బీజేపీ నేతలు.విజయవాడ సత్యనారాయణ పురం శివాజీ కేఫ్ సెంటర్లో నిర్వహించే స్ట్రీట్ మీటింగ్ ద్వారా పోరు యాత్రను ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు సోమూవీర్రాజు ప్రారంభిస్తారు. ఇందు కోసం ప్రత్యేకంగా ఒక బస్సు, ప్రచార రథం సిద్ధం అయ్యాయి. ఏపీలో కుటుంబ పార్టీల రాజకీయాలు కారణంగా రాష్ట్రం నష్టపోతుందనే విషయం బలంగా ప్రజల్లోకి తీసుకుని వెళ్లడం ద్వారా ప్రత్యామ్నాయం వైపు ఓటర్లను మళ్లించాలానేది బీజేపీ ఆలోచన. కేంద్రం నుంచి వివిధ పథకాల ద్వారా లబ్ది పొందిన 2కోట్ల 75లక్షల మంది ప్రజలతో తమ పొత్తు బలంగా ఉందని ప్రకటించుకుంటోంది.

## పశ్చిమగోదావరి జిల్లా అతలాకుతలం

ఏలూరు, సెప్టెంబర్ 19,భారీవర్షం ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాను అతలాకుతలం చేసింది. కుండపోత వర్షం ఏలూరు నగరాన్నిముంచెత్తింది. తెల్లవారు జామునుంచి భారీగా కురుస్తున్న వర్షంతో నగరం తడిసి ముద్దయ్యింది. రహదారులపై 3అడుగుల మేర వర్షపు నీరు ప్రవహిస్తుండటంతో రాకపోకలు స్థంభించాయి. ఎడతెరపిలేని వర్షం కారణంగా నగరంలోని డ్రైనేజీలు పొంగిపొర్లడంతో లోతట్టు ప్రాంతాలు జలమయం అయ్యాయి. ఇటు ఏలూరు జిల్లాలో భారీ వర్షంతో నీట మునిగింది ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రి. దీంతో ఆసుపత్రి ప్రాంగణంలో ప్రవేశించిన వర్షపు నీటితో ఇక్కట్ల పాలవుతున్నారు. చికిత్స కోసం వచ్చిన రోగులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆస్పత్రిలోని పలు విభాగాలు నీటమునిగాయి. పశ్చిమగోదావరి జిల్లా ఉండి నియోజిక వర్గ వ్యాప్తంగా సోమవారం ఉదయం నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పల్లపు ప్రాంతాలన్నీ జలమయమయ్యాయి. విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడడం వలన చిరు వ్యాపారస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ వర్ష ప్రభావం తో రోడ్ల వెంబడి వ్యాపారం చేసుకుంటు జీవనం సాగిస్తున్న వారి పరిస్థితి అగమ్య గోచరంగా తయారయింది. భారీవర్షాల వల్ల లోతట్టుప్రాంతాలు జలమయం అయ్యాయి.ప్రస్తుతం మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతుంది. దీని ప్రభావంతో ఈనెల 20న ఒడిసా, పశ్చిమబెంగాల్‌కు ఆనుకుని వాయువ్య, పశ్చిమమధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడనుంది. ఫలితంగా ఒడిసా, తెలంగాణతోపాటు ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాలో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 24 గంటల్లో ఉత్తర కోస్తాలో అనేకచోట్ల, దక్షిణకోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడా ఉరుములతో వర్షాలు, ఉత్తరకోస్తాలో అక్కడక్కడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ అధికారులు తెలిపారు.

## విశాఖను రాజధానిగా చేయాలి

విశాఖపట్నం విశాఖ పరిపాలన రాజధాని ఏర్పాటు చేయడం ద్వారా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందడంతో పాటు ఆంధ్ర రాష్ట్రం మొత్తానికి అభివృద్ధి ఫలం దక్కుతుందని ఉత్తరాంధ్ర మేధావుల జాయింట్ యాక్షన్ కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. విశాఖ నగరంలోని ప్రెస్ క్లబ్ లో మూడు రాజధానుల అంశంపై మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేఏసీ కన్వీనర్ ప్రొఫెసర్ విజయకుమార్ మాట్లాడుతూ అమరావతి రైతులకు తాము వ్యతిరేకం కాదని, అలాగని మా ప్రాంతానికి వచ్చి అమరావతిని రాజధాని చేయాలని కోరడం సరికాదని అభిప్రాయపడ్డారు. విశాఖపట్నం పరిపాలన రాజధాని చేయడం ద్వారా రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతుందని తెలియజేశారు.

# ఎంసీడీ ఎన్నికలే లక్ష్యమా

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19, (న్యూస్ పల్స్)ఎక్సైజ్ పాలసీ విచారణకు సంబంధించి ఆప్ ఎమ్మెల్యే దుర్గేష్ పాఠక్‌కు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్లు పంపిందని ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా సోమవారం ప్రకటించారు. ఢిల్లీ మున్సిపల్ కార్పొరేషన్ (ఎంసీడీ) ఎన్నికలకు ఆప్ ఇన్‌ఛార్జ్‌గా ఉన్న పాఠక్‌కు సమన్లు రావడంపై ఆందోళన వ్యక్తం చేసిన సిసోడియా, ఏజెన్సీ ఎంసీడీ ఎన్నికలను లక్ష్యంగా చేసుకుంటుందా అని ఆశ్చర్యపోయారు. "ఈరోజు ఆమ్ ఎంసీడీ పోల్ ఇన్‌ఛార్జ్ దుర్గేష్ పాఠక్‌ను ఈడీ పిలిపించింది. ఢిల్లీ ప్రభుత్వ ఎక్సైజ్ పాలసీకి మా ఎంసీడీ పోల్ ఇన్‌చార్జికి సంబంధం ఏమిటి? వారి లక్ష్యం మద్యం పాలసీనా లేదా ఎంసీడీ ఎన్నికలా..?" అని సిసోడియా హిందీలో ట్వీట్ చేశారు. సమన్లపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) నుండి ఇంకా అధికారిక ధృవీకరణ లేదు. అయితే.. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ గత వారం ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22కి సంబంధించి సిసోడియాను తన ఎఫ్ఐఆర్‌లో నిందితుడిగా పేర్కొన్న సీబీఐ నుంచి కేసును స్వాధీనం చేసుకున్న తర్వాత దేశవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో దాడులు నిర్వహించింది. 2021-22 సంవత్సరానికి మద్యం లైసెన్సుల కోసం టెండర్ ప్రక్రియకు అనుచిత ప్రయోజనాలను అందించిన విధానపరమైన లోపాలకు సంబంధించి సిసోడియా స్కానర్‌లో ఉన్నారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ 2021-22 అమలులో ఉఔఅఆ చట్టం 1991, ట్రాన్సాక్షన్ ఆఫ్ బిజినెస్ రూల్స్ (ఁఃఖీ) 1993, ఢిల్లీ ఎక్సైజ్ చట్టం 2009 మరియు ఢిల్లీ ఎక్సైజ్ రూల్స్ 2010 ప్రాథమిక ఉల్లంఘనలను ఢిల్లీ చీఫ్ సెక్రటరీ నివేదిక గుర్తించింది. ఢిల్లీ ఎల్-జీ వీకే సక్సేనా ఆరోపించిన అవకతవకలపై సీబీఐ విచారణకు సిఫార్సు చేసిన తర్వాత కేజ్రీవాల్ ప్రభుత్వం జూలైలో ఈ విధానాన్ని ఉపసంహరించుకుంది. అయితే ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమని పేర్కొంది.

# 21 వరకు వానలే వానలు



విశాఖపట్టణం, సెప్టెంబర్ 19, రాజస్థాన్, పంజాబ్, హర్యానా, కచ్ ప్రాంతాల నుంచి నైరుతి ఋతుపవనాలు ఉపసంహరణకు రానున్న రెండు రోజుల్లో అనుకూలమైన పరిస్థితులు ఉన్నాయి. మరోవైపు వాయువ్యాన్ని ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం సగటు సముద్ర మట్టానికి 5.8 కిలోమీటర్లు ఎత్తు వరకు విస్తరించి కొనసాగుతుంది. దీని ప్రభావంతో ఈరోజు అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడింది. ఈ అల్పపీడనం వాయువ్య దిశగా ఒడిశా తీరం వైపు కదులుతూ తదుపరి 24 గంటలలో మరింతగా బలపడే అవకాశం ఉందని అమరావతి వాతావరణ శాఖ వెల్లడించింది.ఋతుపవన ద్రోణి ఇప్పుడు సగటు సముద్ర మట్టానికి ,భటిండా, ఢిల్లీ, హర్దోయి, వారణాసి, రాంచీ, బాలాసోర్ నుండి తూర్పు వైపు వాయువ్య, ప్రక్కనే ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఉన్న అల్పపీడన ప్రాంతం మీదుగా వెళ్తుందని పేర్కొంది. దీంతో ఏపీలో వివిధ ప్రాంతాలకు రానున్న మూడు రోజుల పాటు వాతావరణ సూచనలు చేసింది.ఉత్తర కోస్తా ఆంధ్రప్రదేశ్, యానాం: ఈరోజు, రేపు, ఎల్లుండి (సెప్టెంబర్ 21వ తేదీ) వరకూ తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు అనేక చోట్ల కురిసే అవకాశముంది. భారీ నుండి అతి భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. ఈదురు గాలులు గంటకు 30 నుండి 40కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్:ఈరోజు, రేపు, ఎల్లుండి (సెప్టెంబర్ 21వ తేదీ) వరకూ వివిధ ప్రాంతాల్లో తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. ఈదురు గాలులు గంటకు 30 నుండి 40కిలోమీటర్ల వేగముతో వీచే అవకాశముంది.రాయలసీమ: ఈరోజు, రేపు, ఎల్లుండి (సెప్టెంబర్ 21వ తేదీ) వరకూ తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది.

# రిజర్వేషన్లు ఆపే దమ్ముందా

హైదరాబాద్, సెప్టెంబర్ 19, (న్యూస్ పల్స్) దమ్ముంటే గిరిజన రిజర్వేషన్లు ఆపి చూడాలని మా సీఎం సవాల్ విసిరారని టీఆర్ఎస్ ఎమ్మెల్యే దానం నాగేందర్ పేర్కొన్నారు. కేంద్రంలోని బీజేపీ పాలన బ్రిటీష్ వారి పరిపాలనలా ఉందని టీఆర్ఎస్ విమర్శించారు. ఇక కేంద్ర హోం మంత్రి అమిత్ షాను బూచిలా చూపిస్తూ, బీజేపీ రాజకీయాలు చేస్తోందని ఆరోపించారు. తెలంగాణ సీఎం కేసీఆర్ కేంద్రానికి దమ్ముంటే గిరిజన రిజర్వేషన్లు ఆపి చూడాలని మా సీఎం సవాల్ విసిరారని దానం నాగేందర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీజేపీ విమోచన దినోత్సవం పేరుతో కార్యక్రమాలు చేసిందని మండిపడ్డారు. అంతేకాదు ఇతర రాష్ట్రాల నుండి నాయకులను తెచ్చిందని ఆరోపించారు.. అమిత్ షా ను ఒక బూచిల చూపిస్తూ బీజేపీ రాజకీయాలు చేయడం సహించారని నేరం అన్నారు. ఇక మహారాష్ట్ర సీఎం ఏక్ నాథ్ షిండే కు అసలు తెలంగాణ గురించి ఏం తెలుసు? అని ప్రశ్నించారు. టీఆర్ఎస్ నాయకులు అడిగిన ప్రశ్నలకు మాత్రం సమాధానం చెప్పరు అని దానం నాగేందర్ అసంతృప్తి వ్యక్తం చేశారు.తెలంగాణ జాతీయ సమైక్యతా దినోత్సవం సందర్భంగా.. గిరిజనులకు 10 రిజర్వేషన్లను అమలు చేస్తామని, వారం రోజుల్లోనే జీవో వస్తుందని సీఎం కేసీఆర్ స్పష్టం చేసిన విషయం తెలిసిందే. కేంద్రం ఆమోదించినా, లేకున్నా, తాము మాత్రం గిరిజన రిజర్వేషన్లు అమలు చేసి తీరుతామని తెగేసి చెప్పారు. సెప్టెంబర్ 17న ఆదివాసీ, బంజారా భవన్‌లను సీఎం కేసీఆర్ ప్రారంభించి, ఎన్టీఆర్ స్టేడియంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఈ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రం ఏర్పాటయ్యాక గిరిజనుల రిజర్వేషన్‌ను 10శాతానికి పెంచాలని అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపినా, ఇప్పటివరకు స్పందన లేదని విమర్శించారు. ఇన్నిరోజులు కేంద్రానికి మొరపెట్టుకొని, విసిగిపోయామని ఓపిక లేదని వారం రోజుల్లోనే రిజర్వేషన్ల జీవోను జారీ చేస్తామని కేసీఆర్ స్పష్టం చేశారు. గిరిజనుల జీవోను గౌరవించి అమలు చేస్తారా? లేకుంటే.. దానిని ఉరి తాడు చేసుకుంటారా? అని సీఎం కేసీఆర్ ప్రధాని నరేంద్రమోదీ పై తీవ్ర స్థాయిలో విరుచుకుపడిన విషయం తెలిసిందే.

# విద్యార్థులకు యాప్ అటెండన్స్

ఏలూరు సెప్టెంబర్ 19, అమ్మా.. బడికి వెళుతున్నానని ఇంటిలో చెప్పి స్నేహితులతో కలిసి షికార్లు కొడుతూ పాఠశాలకు దుమ్మా కొట్టడం ఇకపై కుదరదు.. ప్రభుత్వ పాఠశాలల్లో ఆన్‌లైన్‌లో స్టూడెంట్ అటెండెన్స్ యాప్ ద్వారా హాజరు నమోదు చేయడంతో విద్యార్థులు ఉదయం 9.30 గంటలలోపు పాఠశాలకు రాకుంటే తల్లిదండ్రులకు మెసేజ్ వెళ్లేలా ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపించే అవకాశం ఏర్పడింది. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరుశాతం పెంచడానికి, మధ్యాహ్న భోజన పథకంలో అక్రమాలు జరగకుండా ప్రభుత్వం తీసుకువచ్చిన స్టూడెంట్ అటెండెన్స్ యాప్ దోహదపడుతోంది. ప్రభుత్వ పాఠశాల ఉదయం 9 గంటలకు ప్రారంభమైతే ఒకటి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఆయా క్లాసుల్లో ఉదయం 9.15 గంటల నుంచి 9.30 గంటల వరకు హాజరు వేస్తారు. పాఠశాల ఉపాధ్యాయుడు తన తరగతికి వెళ్లిన వెంటనే సెల్‌ఫోన్‌లో స్టూడెంట్ అటెండెన్స్ యాప్ లాగిన్ అయ్యి విద్యార్థుల హాజరు నమోదు చేస్తారు. సాయంత్రం పూట గతంలో మాదిరి హాజరు పట్టీలో మ్యాన్యువల్‌గా నమోదు చేస్తారు.

## షర్మిల పాదయాత్రలో సునీల్ రెడ్డి

కడప వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు షర్మిల చేస్తున్న పాదయాత్రలో కడప నగరానికి చెందిన వైఎస్ఆర్సిపి యువ నాయకుడు సునీల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజల కోసం అక్కడ పడుతున్న పేదవారి ఇబ్బందులను చూసి వారి కష్టసుఖాలు తెలుసుకుంటూ ముందుకు పాదయాత్ర చేస్తూ వెళుతున్నాను ఆమెకు సంఘీభావం తెలుపుతున్నానని అన్నారు. షర్మిల పార్టీ ఏర్పాటు చేయడం తెలంగాణ ప్రజలకు ఎంత శుభ పరిణామం ఉన్నారు. టిఆర్ఎస్ తెలంగాణలో టిఆర్ఎస్ కాంగ్రెస్ బిజెపిలకు గీటుగా ప్రజలు షర్మిలమ్మకు అడుగడుగునా బ్రహ్మ రథం పడుతున్నారన్నారు తెలంగాణ ప్రజలు ఆమెను నమ్మి ఆమెకు బ్రహ్మరథం పట్టడం చూస్తుంటే వచ్చే ఎన్నికల్లో ఆమెకు పట్టం కట్టే విధంగా ఉందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ టీఆర్ఎస్ పార్టీల ను చూసి విసిగి చెందిన తెలంగాణ ప్రజలు షర్మిలమ్మ వైపు చూస్తున్నారని తెలిపారు

## హిజ్రాల ఆందోళన

యానాం యానాంలో తమపై దాడికి పాల్పడడంతో పాటు చంపుతామని బెదిరించిన యువకులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కోరుతూ హిజ్రాలు కోరంగి పోలీస్ స్టేషన్ను ముట్టడించారు.సుమారు 100 మందికి పైగా హిజ్రాలు జాతీయ రహదారి 216లో పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారు.సుమారు అరగంట పాటు ట్రాఫిక్కు అంతరాయం కలిగింది.అనంతరం తాము పట్టించిన నిందితులను వదిలేస్తారా అంటూ పోలీస్ స్టేషన్లోకి చొచ్చుకెళ్లారు.స్టేషన్లోకి ఎవరినీ వెళ్లనీయకుండా అడ్డంగా కూర్చోవడంతో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఎస్సై శివకుమార్ ముగ్గురు యువకులపై కేసు నమోదు చేస్తామని చెప్పడంతో హిజ్రాలు శాంతించారు.అయితే కేసు నమోదు చేసేవరకూ ఇక్కడి నుంచి వెళ్లేది లేదని చెప్పడంతో అదనపు బలగాలను రప్పించారు.ఈ సందర్భంగా బాధిత హిజ్రాలు ఐశ్వర్య,లిథియా తదితరులు విలేకరులతో మాట్లాడుతూ పొట్టకూటి కోసం యానాం ప్రాంతంలో సంచరిస్తున్న తమపై పది మంది యువకులు మూడు నెలలుగా మానసికంగా,శారీరకంగా చిత్రహింసలకు గురిచేస్తున్నారని అన్నారు.ఆపరేషన్ చేయించుకున్న ఒక మహిళపై ముగ్గురు యువకులు లైంగిక దాడికి పాల్పడేందుకు ప్రయత్నించగా అడ్డుకున్నందుకు కర్రలు,కత్తులతో దాడిచేసి గాయపరిచారని ఆరోపించారు.అంతేకాక తమ వద్ద సెల్ఫోన్లు,పర్సు కూడా లాక్కుని వెళ్లారని ఆరోపించారు.హిజ్రాలపై దాడికి పాల్పడిన కేసుకు సంబంధించి యానాంకు చెందిన కొల్లు మరిడయ్య,ఆకుల సాయిప్రసాద్,మొగలి నానిలపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శివకుమార్ తెలిపారు.

## లిక్కర్ స్కామ్ లో లేను

ఒంగోలు మా పై వచ్చిన లిక్కర్ ఆరోపణలు నిరాధారమైనవని ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి అన్నారు. సోమవారం అయన మీడియాతో మాట్లాడారు. ఢిల్లీ లిక్కర్ వ్యాపారంలో మేము లేము. మేము 70 ఏళ్ల నుండి లిక్కర్ వ్యాపారం లో ఉన్నాము. 8 రాష్ట్రలాలో మా వ్యాపారాలు ఉన్నాయి..ఎక్కడ మచ్చ లేని వ్యాపారం చేస్తున్నామని అన్నారు.మా చెన్నె ,ఢిల్లీ వివాసాల్లో ఇడి దాడులు జరిగాయి. ఏవిధమైన ఆధారాలు, అక్రమాలు జరగలేదని ఈడి అధికారులు తేల్చారు... పంచనామా లో కూడా ఇదే రాశారు. మా పై నే కాదు ..దేశం లో 32 మంది వ్యాపారుల పై కూడా శోదాలు చేశారు. మా కుటుంబం రాజకీయాలో ,వ్యాపారాలలో నీతి గా ఉన్నాము. ఎక్కడ అక్రమాలకు పాల్పడిన దాఖలాలు లేవు. 2024 లో నా కొడుకు ఒంగోలు ఎంపీ గా పోటీ చేస్తారు. ఇది కేవలం వ్యాపారపరమైన ఇడి దాడులు గానే భావిస్తున్నాము. ఇడి దాడులు రాజకీయ దాడులు కానే కాదని అన్నారు.

## టార్గెట్ కుప్పం

విజయవాడ, సెప్టెంబర్ 19, ఏపీలో రాజకీయాలు వేడెక్కుతున్నాయి. ప్రతి రోజు ఒకరిపై ఒకరు మాటల యుద్ధాలతో వార్తల్లో? నిలుస్తున్నారు. ఇరు పార్టీల నేతలు ఒకరిపై ఒకరు విమర్శనాస్త్రాలు సంధించుకుంటున్నారు. ఇప్పుడు వైసీపీ కుప్పం నియోజకవర్గంపై కన్నేసింది. ఎలాగైనా సరే వచ్చే ఎన్నికల్లో కుప్పంలో వైసీపీ జెండా ఎగురవేయాలని ఉవ్విళ్లూరుతోంది. ఈ నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఈనెల 22న కుప్పం నియోజకవర్గంలో పర్యటించనున్నారు. కుప్పం మున్సిపాలిటీలో రూ.66 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రులు, అధికారులు ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. ఇప్పటికే హెలిప్యాడ్, బహిరంగ సభ స్థలాలను సైతం పరిశీలించారు. వచ్చే ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గాన్ని కైవసం చేసుకోవాలనే ఉద్దేశంతో వైసీపీ ఇప్పటి నుంచే వ్యూహాలు రచిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి జగన్ కుప్పం నియోజకవర్గాన్ని విజయవంతం చేయాలని మంత్రులు కోరుతున్నారు.బీసీల ఓట్లతో కుప్పంలో గెలిచిన చంద్రబాబు రైతులకు చేసిందేమి లేదని మంత్రులు ఆరోపిస్తున్నారు. ఎలాగైనా ఈ సారి కుప్పం నియోజకవర్గంలో జెండా ఎగురవేయాలనే పట్టుదలతో ఉంది వైసీపీ. కుప్పం నుండి సీఎం చేతుల మీదుగా చేయూత కార్యక్రమం ప్రారంభం కానుందని డిప్యూటీ సీఎం నారాయణస్వామి ఇటీవల తెలిపారు. చంద్రబాబు నాయుడు గత కొన్ని దఫాలుగా కుప్పం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తూ గెలుపొందుతూ వస్తున్నారు. అయితే ఈ సారి చంద్రబాబు కుప్పం నుంచి బరిలోకి దిగితే బాబు విజయాల పరంపరకు అడ్డుకట్ట వేయాలని వైసీపీ పట్టుదలతో ఉంది.



# అంగన్వాడీ కార్యకర్తలకు, సూపర్వైజర్స్ కు మొబైల్స్ పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్





కర్నూలు, సెప్టెంబర్ 19: జిల్లాలోని అంగన్వాడీ కార్యకర్తలకు, సూపర్వైజర్స్ కు జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు మొబైల్స్ పంపిణీ చేశారు..సోమవారం కలెక్టరేట్ లోని సునయన ఆడిటోరియంలో మొబైల్స్ పంపిణీ కార్యక్రమం జరిగింది .. డైరెక్టర్, మహిళా శిశుసంక్షేమ శాఖ నుండి అంగన్వాడీ కార్యకర్తలకు 1886, సూపర్వైజర్స్ కు 41 బజీఎబబీనిణ మొబైల్స్ అందిన సందర్భంగా వీటిని పంపిణి చేశారు.. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ మొబైల్స్ ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ పిల్లల హాజరు,వైస్సార్ సంపూర్ణ పోషణలో భాగంగా గర్భవతి,బాలింత, పిల్లల కు భోజనం,పిల్లల పెరుగుదల పర్యవేక్షణ, పోషణట్రాకర్ కు సంబంధించిన ఫోటోలు, డేటా ప్రతిరోజు అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, ఆతీనీ నాగేశ్వరావు, డి పి ఓ నాగరాజు నాయుడు, మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి కుమారి తదితరులు పాల్గొన్నారు..

# గ్రామ సచివాలయాల పని తీరును ఎంపిడిఓ లు పర్యవేక్షించాలి

## రీఓపెన్ జీరో కావాలి జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు

కర్నూలు,సెప్టెంబర్ 19: గ్రామ సచివాలయాల పని తీరును ఎంపిడిఓ లు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ పి కోటేశ్వరరావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లో నిర్వహించిన స్పందన కార్యక్రమం లో ప్రజల నుండి కలెక్టర్ సమస్యలకు సంబంధించిన వినతులు స్వీకరించారు.. ఈ కార్యక్రమంలో కలెక్టర్ తో పాటు జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, జిల్లా అధికారులు పాల్గొన్నారు.అర్జీల స్వీకరణ అనంతరం కలెక్టర్ స్పందన అర్జీల పరిష్కారం, ఇతర అంశాలపై జిల్లా అధికారులతో నేరుగాను, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు..ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల స్థాయిలో అభివృద్ధి కార్యక్రమాల కు సంబంధించి నోడల్ ఆఫీసర్ ఎంపీడీఓ అని, ప్రస్తుతం అభివృద్ధి కార్యక్రమాలన్నీ గ్రామ సచివాలయాల స్థాయి నుంచే జరుగుతున్నాయన్నారు.. అందువల్ల గ్రామ సచివాలయాలు సక్రమంగా పని చేసేలా వాటి పని తీరును ఎంపిడిఓ లు పర్యవేక్షించాలన్నారు.. సచివాలయ సిబ్బంది పై ఫిర్యాదులు వస్తే వెంటనే విచారించాలన్నారు.. వాస్తవమైతే సిసిఏ రూల్స్ ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎంపీడీఓ లను ఆదేశించారు..గ్రామ,వార్డ్ సచివాలయాలు, మునిసిపల్ పరిపాలన కు సంబంధించిన అర్జీలు తరచుగా రీఓపెన్ అవుతున్నాయన్నారు. పదే పదే చెప్తున్నా పట్టించుకోకపోతే కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వీటిని వెరిఫై చేయడం జరుగుతుందన్నారు . ప్రస్తుతం 6 అర్జీలు తీవనీజూవని అయ్యాయని, ఇకపై రీఓపెన్ జీరో ఉండాలని కలెక్టర్ ఆదేశించారు..సమస్య పరిష్కారానికి సంబంధించి ఫోటో లు 56 శాతం మాత్రమే అప్లోడ్ చేశారని, మునిసిపల్ పరిపాలనకు సంబంధించి 39 అర్జీలు రాగా, 35 అర్జీలకు ఫోటో లు అప్లోడ్ చేయలేదన్నారు.. అలాగే ఫ్యామిలీ వెల్ఫేర్ 10 అర్జీలు రాగా ఒక్క అర్జీకి కూడా ఫోటో లు అప్లోడ్ చేయలేదన్నారు.. ఆరోగ్య శ్రీ కి సంబంధించి 24 కు గాను 20 అర్జీలకు ఫోటోలు అప్లోడ్ చేయలేదన్నారు.. వంద శాతం అర్జీ లకు అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.. సచివాలయ సిబ్బంది చే పాఠశాలల తనిఖీ కి సంబంధించి కన్సిస్టెంట్ రిథంస్ యాప్ నిర్వహణ లో కర్నూలు అర్బన్, కౌతాలం, హ్వాలగుంద, మంత్రాలయం, కృష్ణగిరి మండలాలు వెనుకబడి ఉన్నాయన్నారు..ఈ అంశంపై ముఖ్యమంత్రి సమీక్షిస్తున్నారని, సీరియస్ గా తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.. కోర్టు కేసులకు సంబంధించి కంటెప్ట్ రాకుండా ప్రతి రోజు ఆన్లైన్ వెబ్ సైట్ ను పర్యవేక్షించాలన్నారు ...వాలంటీర్ల ద్వారా ప్రభుత్వ పథకాలకు సంబంధించిన లబ్ధిదారుల స్పందన ను యాప్ లో అప్లోడ్ చేయాలని కలెక్టర్ ఆదేశించారు..జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి మాట్లాడుతూ భూ రీ సర్వే పనులు వేగవంతం చేయాలని తహసీల్దార్ లను ఆదేశించారు.. .ఆధార్ – ఓటర్ కార్డు అనుసంధాన కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని ఇఖీూ,ంఇఖీూ లను ఆదేశించారు.. ఆధార్ కార్డు లేనట్లయితే ఫారం 6 బి లో పేర్కొన్న 11 పత్రాల్లో ఏదో ఒక పత్రాన్ని తీసుకోవాలని జే సి ఆదేశించారు..

# స్పందన ఫిర్యాదులకు చట్టపరిధిలో సత్వర పరిష్కారం....నంద్యాల జిల్లా ఎస్పీ





నంద్యాల జిల్లా బొమ్మల సత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం (19-09 202 ) నిర్వహించిన స్పందన కార్యక్రమంలో ఫిర్యాదిదారుల నుంచి నంద్యాల జిల్లా ఎస్పీ శ్రీ కె.రఘువీర్ రెడ్డి ఎఖూ గారు 90 ఫిర్యాదులను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండీ విచ్చేసిన ఫిర్యాదిదారుల సమస్యలను జిల్లా ఎస్పీ గారు అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో స్వయంగా ఫోన్ లో మాట్లాడి చట్టపరిధిలో ఫిర్యాదిదారుల సమస్యలను సత్వరమే పరిష్కరించాలని, ఫిర్యాదులు తిరిగి పునరావృతం కాకుండా చూడాలని, ఫిర్యాదిదారుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరించరాదని ఆదేశించారు .ఫిర్యాదులలో కొన్ని...1) అబ్బిపురం గ్రామానికి చెందిన వెంకట లక్ష్మమ్మ డబ్బులు అప్పుగా తీసుకుని తిరిగి ఇవ్వడం లేదు అని అబ్బిపురం గ్రామానికి చెందిన రమణమ్మ ఫిర్యాదు చేశారు.2) వెల్దుర్తి మండలం చర్లకొత్తూరు గ్రామానికి చెందిన జె చంద్రమోహన్ చౌదరి అనే వ్యక్తి బ్యాంకు ద్వారా బ్రెలలోనూ ఇప్పిస్తానని నమ్మబలికి మూడు లక్షల రూపాయలు అకౌంట్ లో వేయించుకొని మోసం చేసినారని డోన్ మండలం ఆవుల దొడ్డి గ్రామానికి చెందిన ఎస్ లక్ష్మీకాంతరెడ్డి ఫిర్యాదు చేశారు

# విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం...





జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐపియస్ గారు సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ గారు మాట్లాడి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి ఈరోజు మొత్తం 101 ఫిర్యాదులు వచ్చాయి.వచ్చిన ఫిర్యాదుల్లో

## జిల్లా ఎస్పీ శ్రీ సిద్దార్థ్ కౌశల్ ఐపియస్ గారు.
## స్పందన కార్యక్రమానికి 101 ఫిర్యాదులు.
## స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి , పరిష్కరించాలని పోలీసు అధికారులను ఆదేశించిన ... జిల్లా ఎస్పీ.

కొన్ని ...1)రైల్వే ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు తీసుకోని మోసం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలుకు చెందిన హరిసాయినాథ్ రెడ్డి ఫిర్యాదు చేశారు.2)మున్సిపల్ పాలిటి (దోమల మందు స్ప్రే జాబ్) లో ఉద్యోగం ఇప్పిస్తామని డబ్బులు తీసుకొని మోసం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు, జోహరాపురం కు చెందిన అల్లబకాష్ ఫిర్యాదు చేశారు.3)లోన్ అప్లై చేయకున్న లోన్ అప్లై చేసినట్లు , సిబిల్ రిపోర్టులో రుణం తీసుకున్నట్లు ఉందని నా పాన్, ఆధార్ కార్డులను దుర్వినియోగం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు వెంకటరమణ కాలనీకి చెందిన గిరిధర్ ఫిర్యాదు చేశారు.4) కుటుంబంలోని దోషాలు తొలగిస్తానని, తాంత్రికంగా బాగు చేస్తానని, పూజలు చేయడానికి నగదు, వెండి, బంగారం కావాలని చెప్పి తీసుకుని అమాయక మహిళలను మోసం చేస్తున్న ఆదోనికి చెందిన శేఖర్ పై చర్యలు తీసుకోవాలని ఒక మహిళ ఫిర్యాదు చేశారు.

# హను సెకండ్ వరల్డ్ వార్ స్టోరీ ఎవరితో?



గత కొంత కాలంగా వరుస ఫ్లాపుల్ని ఎదుర్కొన్న దర్శకుడు హను రాఘవపూడి. అందాల రాక్షసి కృష్ణగాడి వీర ప్రేమగాథ' వంటి సినిమాల తరువాత ఆ స్థాయి సక్సెస్ ని అందుకోవాలని చేసిన హను ప్రయత్నాలన్నీ బెడిసికొట్టాయి. ఈ నేపథ్యంలో తను తెరకెక్కించిన ఎపిక్ లవ్ స్టోరీ 'సీతారామం'. దుల్కర్ సల్మాన్ మృణాల్ ఠాకూర్ జంటగా నటించిన ఈ మూవీ ఆగస్టులో విడుదలై ఎపిక్ బ్లాక్ బస్టర్ అనిపించుకుంది. విమర్శకులతో పాటు ప్రేక్షకులు కూడా ఈ మూవీపై ప్రశంసల వర్షం కురిపించారు.1964లో జరిగిన ఓ ఫిక్షనల్ కథగా హను రాఘవపూడి ఈ మూవీని ఓ దృశ్య కావ్యంగా తెరకెక్కించిన తీరు ప్రతీ ఒక్కరినీ ఔరా అనిపించింది. ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలైన ఈ మూవీ తొలి రోజు ఆశించిన స్థాయి ఓపెనింగ్స్ ని రాబట్టలేకపోయింది. కారణం దుల్కర్ మృణాల్ లకు తెలుగులో ఇది తొలి సినిమా కావడమే. ఫస్ట్ షోతో టాక్ బయటికి రావడంతో మౌత్ టాక్ మొదలైంది. దీంతో సినిమా హ్యూజ్ హిట్ అని లేలిపోవడంతో ప్రేక్షకులు విమర్శకులు ఈ మూవీకి బ్రహ్మరథం పట్టారు.భారీ కలెక్షన్ లని సొంతం చేసుకున్న ఈ మూవీ తరువాత హను రాఘవపూడి మరో పీరియాడిక్ యాక్షన్ డ్రామాని తెరపైకి తీసుకురాబోతున్నారంటూ గత కొన్ని రోజులుగా వరుస కథనాలు వినిపిస్తున్నాయి. ఈ కథ కూడా హిందూ ముస్లీమ్ జంట ప్రేమకథ నేపథ్యంలోనే సాగుతుందని తెలుస్తోంది. ఇదిలా వుంటే ఈ మూవీకి సంబంధించిన ఓ ఆసక్తికరమైన విషయాన్ని తాజాగా ఓ యూట్యూబ్ ఛానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో హను రాఘవపూడి వెల్లడించారు.సెకండ్ వరల్డ్ వార్ పేపథ్యంలో ఈ మూవీ వుంటుందని ఆర్మీ నేపథ్యంలో సాగుతుందని స్పష్టం చేశాడు. ఈ మూవీని హీరో నేచురల్ స్టార్ నానితో ఖచ్చితంగా చేస్తానని చెప్పుకొచ్చాడు. గతంలో నేచురల్ స్టార్ నానితో హను రాఘవపూడి 'కృష్ణగాడి వీర ప్రేమగాథ' మూవీని రూపొందించిన విషయం తెలిసిందే. ప్రేమకథకు టెర్రిరిజానికి లింకప్ చేస్తూ తెరకెక్కించిన ఈ మూవీ మంచి విజయాన్ని సాధించడమే కాకుండా హీరో నానికి మంచి పేరు తెచ్చిపెట్టింది.మళ్లీ ఈ ఇద్దరు కలిసి సెకండ్ వరల్డ్ వార్ నేపథ్యంలో సాగే ప్రేమకథా చిత్రాన్ని చేయబోతుండటం ఆసక్తికరంగా మారింది. దీనికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే బయటికి రానున్నాయి. ప్రస్తుతం నాని 'దసరా'మూవీలో నటిస్తున్న విషయం తెలిసిందే. శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవుతున్న ఈ మూవీని వచ్చే ఏడాది మార్చి 30న విడుదల చేయబోతున్నారు.

# చెత్త సినిమా అయితే 150 కోట్లు ఎలా తెస్తుందా! అలియాభట్

రణబీర్ కపూర్-అలియాభట్ జంటగా నటించిన 'బ్రహ్మాస్త్ర' మొదటి భాగం ఇటీవల రిలీజ్ అయిన సంగతి తెలిసిందే. తొలి షోతో సినిమాకి నెగిటివ్ రివ్యూలు సహా టాక్ మొదలైంది. 400 కోట్లు ఖర్చు బూడిదల పోసిన పన్నీరంటూ విమర్శలు తెరపైకి వచ్చాయి. కానీ టాక్ తో సంబంధం లేకుండా సినిమా



భారీ ఓపెనింగ్స్ సాధించింది.రెండు రోజుల్లోనే 100 కోట్లు..అటుపై 250 కోట్ల క్లబ్ లోనూ నిలిచింది. దీంతో బాలీవుడ్ కి ఊపిరి పోసిన చిత్రంగా పేరు దక్కించుకుంది. సినిమా బ్రేక్ ఈవెన్ కష్టమైనా నెగిటివ్ టాక్ వచ్చినా ఈ రేంజ్ లో వసూళ్లు రావడంతో ట్రేడ్ సైతం విస్తుపోయింది. వరుస ఫ్లాప్ లతో సతమతమవుతోన్న బాలీవుడ్ కి ఈ సినిమా ఊపిరిపోసింది.తాజాగా ఈ సినిమాకొచ్చిన విమర్శలపై అలియాభట్ తనదైన శైలిలో స్పందించింది. 'సినిమాపై ప్రతికూల వ్యాఖ్యలను పట్టించుకోకూడదని బ్రహ్మాస్త్ర టీమ్ నిర్ణయించుకుంది. అందుకే వాటి గురించి మేము ఎప్పుడూ ఆలోచించలేదు.ప్రతి ఒక్కరూ తమ అభిప్రాయాన్ని వ్యక్తం పరచడంలో తప్పులేదు. అలాంటి అభిప్రాయాలు చెప్పే హక్కు ప్రతీ ఒక్కరికి ఉంటుంది.వాటిని మేము ఎప్పుడూ గౌరవిస్తాం. సినిమా నిజంగా చెత్తగా ఉంటే బాక్సాఫీస్ వద్ద 150 కోట్ల మార్కు దాటేది కాదు. ఆ నెంబర్ సినిమా ఎలా ఉంది అన్నది చెబుతుంది' అని తెలిపింది. మొత్తానికి అలియాభట్ విమర్శలపై ఎవరి మనసులు నొచ్చుకోకుండా స్వీట్ సెటైర్ వేసింది. మరి ఈ విమర్శలపై హబ్బీ రణబీర్ ఎలా స్పందిస్తారో చూడాలి.ప్రస్తుతం అలియాభట్ గర్భిణి కావడంతో ఇంట్లోనే విశ్రాంతి తీసుకుంటుంది. 'బ్రహ్మాస్త్ర' ప్రమోషన్ కోసం ఎంతగా శ్రమించిందో తెలిసిందే. ప్రచారంలో భాగంగా టీమ్ తో కలిసి అన్ని రాష్ట్రాలు చుట్టేసింది. హాలీవుడ్ ఎంట్రీ మూవీ హార్ట్ ఆఫ్ స్టోన్ షూటింగ్ సైత ఎంతో ఉత్సాహంగా పూర్తిచేసింది. ఆ సినిమా ప్రచారానికి అమ్మడు రెడీ అయిపోతున్న సంగతి తెలిసిందే.

# 'రెడ్' బ్యూటీ హాట్ అందాల క్లీ వేజ్ షో అదరహో





రవితేజ హీరోగా నటించిన నేల టికెట్ సినిమాలో హీరోయిన్ గా నటించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన ముద్దుగుమ్మ మాళవిక శర్మ. తెలుగు లో మొదటి సినిమాతోనే ఫ్లాప్ ను మూట కట్టుకుంది. ఆ సినిమా ఫ్లాప్ నుండి బయట పడేందుకు కొంత సమయం పట్టింది. దాదాపుగా రెండేళ్ల తర్వాత రామ్ కి జోడీగా రెడ్ సినిమాలో నటించే అవకాశం దక్కింది.రామ్ 'రెడ్' సినిమా ఫలితం నేలటికెట్ కంటే పెద్దగా తేడా ఏమీ లేదు. దాంతో మళ్లీ మాళవిక శర్మ కి నిరాశే మిగిలింది. తెలుగు లో చేసిన రెండు సినిమాలు కూడా ఫ్లాప్ అవ్వడంతో మళ్లీ ఈమెకు టాలీవుడ్ లో ఆఫర్ లు ఇప్పటి వరకు రాలేదు. దాంతో మరో భాషలో ప్రయత్నించి ఒక హిందీ సినిమా ఒక తమిళ సినిమా లో ఆఫర్లు సొంతం చేసుకుంది.ప్రస్తుతం మేకింగ్ దశలో ఆ సినిమాలు ఉన్నాయి. ఆ సినిమాలు ఎలాంటి ఫలితాన్ని ఇస్తాయో తెలియదు కానీ మొన్నటి వరకు ఈ అమ్మడు స్కిన్ షో విషయంలో కాస్త ఇబ్బంది పడేది. కానీ ఇప్పుడు మాత్రం యదేశ్చగా స్కిన్ షో చేసేందుకు మొహమాటం పడటం లేదు. అందాల ఆరబోత విషయంలో తప్పు లేదనే విషయాన్ని ఈ అమ్మడు గుర్తించినట్లుగా ఉంది.అందుకే ఈమధ్య రెగ్యులర్ గా అందాల ఆరబోత చేస్తూ సోషల్ మీడియాలో ట్రెండ్ అవుతోంది. హీరోయిన్ గా ఈ అమ్మడు చేసిన సినిమాలు కొన్నే అయినా కూడా సోషల్ మీడియాలో అందాల ఆరబోతతో మంచి ఫాలోయింగ్ ను దక్కించుకుంది. ఈ రెడ్ హాట్ బ్యూటీ చీర కట్టు లో క్లీ వేజ్ షో తో మతులు పోగొట్టినంత పని చేస్తోంది.ఈ అమ్మడి స్కిన్ షో.. క్లీ వేజ్ సో వల్గర్ గా కాకుండా చాలా అందంగా రొమాంటిక్ గా ఉన్నాయంటూ నెటిజన్స్ కామెంట్స్ చేస్తున్నారు. ఇంత అందగత్తెకు టాలీవుడ్ లో సరైన సినిమాలు పడక పోవడంతో ఫ్లాప్ లు పడ్డాయని.. రెండు సక్సెస్ లు పడితే టాలీవుడ్ లో స్టార్ హీరోయిన్ గా మారే అవకాశం ఉందంటూ కామెంట్స్ వస్తున్నాయి.

# యువీ సాగించిన ఆ విధ్వంసానికి 15 ఏండ్లు..



అది 2007 టీ20 ప్రపంచకప్. అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నిర్వహించిన తొలి పోట్టి ప్రపంచకప్‌లో భాగంగా ఇండియా-ఇంగ్లండ్ మధ్య మ్యాచ్. వేదిక సౌతాఫ్రికాలోని డర్బన్. పదిహేనేండ్లు గడుస్తున్నా ఈ మ్యాచ్ తాలూకూ జ్ఞాపకాలు ఇప్పటికీ భారత క్రికెట్ అభిమానుల్లో మెదులుతూనే ఉన్నాయి. భారత్ బ్యాటింగ్ చేస్తున్నప్పుడు యువరాజ్ సింగ్ సృష్టించిన విధ్వంసం ఇప్పటికీ యూట్యూబ్‌లో ఓ క్లాసిక్‌గా మన్ననలు పొందుతూనే ఉంది. అసలు ఆ రాత్రి ఏం జరిగిందంటే..!భారత్-ఇంగ్లండ్ మధ్య కింగ్స్‌మీడ్‌లో జరిగిన ఆ మ్యాచ్‌లో టీమిండియా తొలుత బ్యాటింగ్ చేసింది. ఓపెనర్లు గౌతం గంభీర్ (58), వీరేంద్ర సెహ్వాగ్ (68) లు తొలి వికెట్‌కు 136 పరుగుల భారీ భాగస్వామ్యాన్ని జతకలిపారు. అప్పటికే ఈ ఇద్దరూ స్టేడియంలో ఫోర్లు, సిక్సర్ల వర్షం కురిపించారు. కానీ అవి చిరుజల్లులే అని అభిమానులకు తర్వాత తెలిసొచ్చింది. అసలు తుఫాను 19వ ఓవర్లో మొదలైంది. ఆ తుఫాను పేరు యువరాజ్ సింగ్. అప్పటికి పాలబుగ్గల పసివాడిగా ఉన్న నేటి ఇంగ్లండ్ దిగ్గజ బౌలర్ స్టువర్ట్ బ్రాడ్‌కు చుక్కలు చూపించాడు యువీ..ఆ ఓవర్‌కు ముందు ఇంగ్లండ్ ఆల్‌రౌండర్ ఆండ్రూ ఫ్లింటాఫ్ వేసిన 18వ ఓవర్లో యువీ సిక్సర్ కొట్టాడు. అయితే తన ఓవర్ అయిపోయాక ఫ్లింటాఫ్ వెళ్తూ వెళ్తూ యువరాజ్‌ను ఏదో అనుకుంటూ వెళ్లాడు. అప్పటికే ఫ్లింటాఫ్ దగ్గరికి వెళ్లిన యువీకి ధోని, అంపైర్ నచ్చజెప్పడంతో అతడు ఆగిపోయాడు. కానీ ఫ్లింటాఫ్ మీద కోపాన్నంతా బ్రాడ్ బౌలింగ్ మీదకు షిఫ్ట్ చేశాడు యువీ. అంతే.. ఆ తర్వాత జరిగిన విధ్వంసం అంతా ఇంతా కాదు. వరుసగా ఆరు బంతుల్లో ఆరు సిక్సర్లు. తొలి నాలుగు సిక్సర్లు కొట్టాక.. ఐదో బంతిని వేయడానికి భయంతో వణికిపోయానని బ్రాడ్ ఓ సందర్భంలో చెప్పాడంటే యువీ విధ్వంసం ఏ విధంగా సాగిందో అర్థం చేసుకోవచ్చు. పాపం యువీని మాటలన్నది ఫ్లింటాఫ్ అయితే బలైంది మాత్రం బ్రాడ్.ఈ మ్యాచ్ నేటి (2007 సెప్టెంబర్ 19)కి 15 ఏండ్లు పూర్తి చేసుకుంది. ఈ సందర్భంగా సోషల్ మీడియాలో యువీ ఆరు సిక్సర్ల వీడియో ట్రెండ్ అవుతున్నది. ఆ మ్యాచ్‌లో యువరాజ్.. 12 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేశాడు. ఇందులో ఏడు సిక్సర్లు (42 పరుగులు వాటిద్వారే) ఉన్నాయి. ఇప్పటికీ ఈ రికార్డు చెక్కు చెదరలేదు. ఈ వీడియోలో యువరాజ్ సిక్సర్ల వర్షంతో పాటు రవిశాస్త్రి కామెంటరీ కూడా అభిమానులను అలరిస్తుంది. తాజాగా యువీ కూడా తన కొడుకుతో కలిసి ఈ మ్యాచ్‌ను చూస్తూ ఎంజాయ్ చేస్తున్న ఓ వీడియోను ట్విటర్‌లో పోస్ట్ చేశాడు. మరింకెందుకాలస్యం.. ఆ విధ్వంసంపై మీరూ ఓ లుక్కేయండి..

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL - 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190